జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 26 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 35 | పేజీలు : 12 వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# ఉద్యానవనంగా మార్కాపురం జిల్లా



- జులై 1కి వెలిగొండ నుంచి నీరు విడుదల
- మార్కాపురం జిల్లా దోర్నాల గంటావానిపల్లెలో సీఎం చంద్రబాబు పర్యటన
- వెలిగొండ ఫీడర్ కాలువ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- రైతులతో కలిసి ఫీడర్ కెనాల్ పనుల పరిశీలన



**అమరావతి**

ఈ ఏడాది జులై 1 నాటికి వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని జూన్ 15 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను నిర్దేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల్ని పరిశీలించిన సీఎం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పడ్డాక తొలిసారి జిల్లాలో పర్యటించారు. దోర్నాలలోని గంటవానిపల్లె వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీజర్ కాలువ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. వెలిగొండ పూర్తైతే భూగర్భజలాలు పెరిగి, బోర్లు, చెరువులకు నీళు వస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులు, ఫీడర్ కాలువ పనులు వేగంగా సాగుతున్నాయని హర్షం వెలిబుచ్చారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మీరే ప్రారంభోత్సవం కూడా చేయబోతున్నారంటూ సీఎంను ఉద్దేశించి రైతులు వ్యాఖ్యానించారు. రూ.2,500 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నా పూర్తి చేయకుండానే గత పాలకులు ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు నాటకాలాడారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఫీడర్ కాలువ లైనింగ్ పనుల్ని పరిశీలించిన సీఎం అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 11,580 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఫీడర్ కాలువ పనులు చేపట్టామని అధికారులు వివరించారు. నల్లమలసాగర్ ప్రాంతంలో మూడు గ్యాప్స్ ఫిల్ చేయడం ద్వారా రిజర్వాయర్ ఏర్పడిందని ఇందులో 53.83 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఫ్లడ్ సీజన్ ప్రారంభమయ్యేనాటికి ఫీడర్ కాలువ సిద్ధమవుతుందని స్పష్టం చేశారు.

**సొరంగాలలో జరుగుతున్న పనులపై ఆరా**

ఈ సందర్భంగా స్థానిక చెరువులు నింపేందుకు స్ట్రక్చర్లు పూర్తి చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెలిగొండ టన్నెళ్లు పూర్తయ్యాక పోరుమామిళ్ల, రాచర్లకు కూడా నీరు వెళ్లేలా చర్యలూ తీసుకోవాలన్నారు. అనంతరం నల్లమలసాగర్ ఫీడర్ కెనాల్‌ను ఏరియల్ వ్యూ ద్వారా సీఎం తిలకించారు. జులై 1 నాటికి వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరు ఇవ్వబోతున్నామని అధికారులకు స్పష్టం చేసిన సీఎం ఆ దిశగా పనులు - మిగతా3లో



## రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే వైసీపీ పనిగట్టుకుని అబద్ధాలు ప్రచారం చేస్తోంది

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులు నేడు పూర్తి కావొస్తున్నాయని వెల్లడి
- రాజధాని లేని రాష్ట్రం నిందను పోగొట్టి, ప్రజలు మెచ్చే రాజధానిని నిర్మిస్తున్నామన్న మంత్రి
- తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందని అందరికీ తెలిసిందన్న మంత్రి

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం



- నిర్లక్ష్యం వహించొద్దు: సీఎం చంద్రబాబు
- శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం పాల ఘటనలపై సీఎం సమీక్ష
- బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరా
- ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

**అమరావతి**


ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం పాల ఘటనలపై సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడారు. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం ఘటనల్లో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రిలో సీరియస్ కండిషన్?లో ఉండి చికిత్స పొందుతున్న ఇద్దరి బాధితుల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారని, మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామని అధికారులు చెప్పారు. వీరిద్దరి - మిగతా3లో



## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ

- ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్
- ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉండటంపై క్షమాపణలు చెప్పిన బిల్‌గేట్స్
- ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టీకరణ

2



## ఎన్నికల కోసం లగ్జరీ ప్రచార వాహనాలు

- రోల్స్ రాయిస్ తరహా ఫీచర్లు
- ధర రూ.కోట్లకు పైనే!
- కోయంబత్తూరులో అత్యాధునిక ఎన్నికల ప్రచార వాహనాలు తయారీ
- అందులో కంప్యూటర్లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు
- రోల్స్ రాయిస్ తరహా ఫీచర్లు!

2



## ఇళ్లంతా నోట్ల కట్టలే!


- ప్రభుత్వ అధికారి ఇంట్లో రూ.4 కోట్ల నగదు స్వాధీనం
- చరిత్రలో ఇదే తొలిసారి!
- ఒడిశాలో బయటపడ్డ మరో అధికారి బాగోతం
- గనుల శాఖ అధికారి ఇంట్లో రూ.4 కోట్ల నగదు స్వాధీనం
- దేబబ్రత మహంతిని అరెస్టు చేసిన పోలీసులు
- భువనేశ్వర్‌లో రెండంతస్తుల భవనంలో 130 గ్రా.బంగారం గుర్తింప

## 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు



- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'
- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు
- కర్ణాటక ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు

# ఏపీలో బీసీ రిజర్వేషన్లు




**విజయవాడ :** స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శాసనసభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలతోపాటు ఆహార పౌరసరఫరాలశాఖకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి గ్రాంట్ల కోసం అభ్యర్థనపై చర్చ తర్వాత చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే పై ఎంతో నమ్మకంతో ఓట్లేసి గెలిపించారు. ఆ నమ్మకాన్ని కాపాడుకోవాలి. వైసీపీ హయాంలో బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుంచి తగ్గించారు. మళ్లీ వాటిని పెంచడానికి ఏకసభ్య కమిషన్ వేశాం. నివేదిక రాగానే చట్టం చేసి అమలుచేస్తాం. బీసీల రక్షణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేశాం. వారిచ్చే నివేదికను అమలు చేస్తాం. బీసీ వర్గాల్లోని కొందరు తమను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలని కోరారు. వాటిని కేంద్రానికి పంపాం అని తెలిపారు.బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తాం. ప్రజాప్రతినిధులు ఏ పనిచేసినా, దాని ద్వారా బలహీనవర్గాల్ని ఎంతవరకు ఆదుకుంటున్నామన్న సంగతి దృష్టిలో ఉంచుకోవాలి. ఇది బలహీనవర్గాల ప్రభుత్వం. వారికి అన్నివిధాలా అండగా ఉంటాం అని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ 1996‘97లో తొలిసారిగా టీడీపీ ప్రభుత్వమే తెచ్చింది. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడలేకపోయాయి. సుప్రీంకోర్టు అనుమతివ్వడంతో మళ్లీ ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేశాం అని తెలిపారు.

**తమ్ముళ్ల నిరాశ...**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా కేసులకు భయపడకుండా అప్పటి ప్రభుత్వాన్ని ఎదిరించిన వారికి నేడు అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు కూడా గుర్తింపు లేదని కార్యకర్తలు వాపోతున్నారు. మాజీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి కూడా చంద్రబాబు, లోకేశ్ లు కేవలం పాలనపై దృష్టి పెట్టకుండా పార్టీ క్యాడర్ గురించి ఆలోచిస్తే మంచిదని ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అనేక మంది పార్టీకి చెందిన కార్యకర్తల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇతర పార్టీల నుంచి ఎన్నికలకు ముందు వచ్చిన వారికి ఉన్న గుర్తింపు గత ఐదేళ్లు జెండా మోసిన వారికి ఎక్కడుందంటూ సోషల్ మీడియాలో క్యాడర్ ప్రశ్నిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అభిమానిని అని చెప్పుకుని ముందు వరుసలో నిలబడిన చాలామంది అధికారంలో ఉండగా దూరం అవుతున్నారు. అంతే కాదు వారంతా టీడీపీ అని చెప్పుకునేందుకు ఇష్టపడటం లేదు. 2014 లో పార్టీ పిలుపు అందుకొని సమైక్య రాష్ట్రం కోసం పోరాటం, విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కేసీఆర్ ను సోషల్ మీడియాలో ఉతికి ఆరేయడం, జగన్ బ్యాచ్ దృష్టిలో పడి వాళ్ళ అరాచకాలను ఎదుర్కోవడానికి అనేక తిప్పలు పడ్డ వారంతా నేడు సైలెంట్ అయ్యారు. వారిని స్థానిక ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో పాటు వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్య ఇవ్వడాన్ని కూడా తప్పుపడుతున్నారు. కార్యకర్తల సమావేశంలో తాము చంద్రబాబుతో నేరుగా ఫిర్యాదు చేయాలన్నా కొందరు అడ్డుకుంటున్నారంటున్నారు. 2014 నుండి టీడీపీ ప్రభుత్వం లో ఏమాత్రం ప్రతిఫలం ఆశించకుండా పనిచేసిన వారు నేడు నాయకత్వానికి కనిపించకుండా పోవడం పట్ల ఆవేదన చెందుతున్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసుకుని మరీ పార్టీని ముందుకు నడిపించినా అధికారంలోకి వచ్చినా ఏ మాత్రం ప్రయోజనం లేదని అంటున్నారు. 2019 చాప కింద నీరులాగా ప్రజల్లో నెగటివ్ టాక్ తో టీడీపీ ఓడిపోయింది. అయిదేళ్లు పార్టీ కోసం నిలబడిన వాళ్ళకు కేసులు , అప్పులు మిగిలాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో త్యాగాలు చేసిన కార్యకర్తలు, అభిమానులు కనుమరుగు అయిపోయారని వారు నెట్టింట ఆవేదన చెందుతున్నారు. అగ్రనేతల దృష్టిలో ఉన్న కొద్ది మందికి కార్పొరేషన్ల పదవులు దక్కాయని, మిగిలిన వారికి రిక్త హస్తాలు చూపుతున్నారంటున్నారు. మరి తమ్ముళ్ల ఆవేదన ఇప్పటికైనా పార్టీ అగ్రనాయకత్వం చెవికి చేరుతుందా? లేదా? అన్నది చూడాలి.

# మూడేళ్ల ముందు నుంచే లెక్కలు



ఆంధ్రప్రదేశ్ లో 2029 ఎన్నికలు ఇంకా మూడు సంవత్సరాల దూరంలో ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీల్లో ఇప్పటి నుంచే చురుకుదనం కనిపిస్తోంది. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ , ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , అలాగే కూటమిలో భాగమైన జనసేన పార్టీ తమ తమ స్థాయిలో వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజాభిప్రాయాన్ని తమవైపు తిప్పుకునేందుకు ప్రతి పార్టీ వేర్వేరు మార్గాలను అనుసరిస్తోంది.ప్రస్తుతం అధికార కూటమిలో కీలక పాత్ర పోషిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి పెట్టారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిని బలోపేతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరేలా కార్యక్రమాలు చేపడితే అది ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా మారుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రజా సమస్యలపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో లోపాలను ఎత్తిచూపుతూ, తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తున్నారు. గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసి, తిరిగి ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ అంతర్గత వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం ద్వారా 2029లో బలంగా పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జనసేన పార్టీకి నాయకత్వం వహిస్తున్న పవన్ కళ్యాణ్ యువత, మధ్యతరగతి వర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ, పార్టీ బలాన్ని పెంచే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో చెప్పడం కష్టం అయినప్పటికీ, జనసేన తన ప్రాతినిధ్యాన్ని పెంచుకోవాలని చూస్తోంది.ఏ పార్టీ ముందుందనే ప్రశ్నకు ఇప్పుడే స్పష్టమైన సమాధానం చెప్పడం కష్టమే. ఎన్నికల ఫలితాలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, నాయకత్వంపై ప్రజల అభిప్రాయం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే యువ ఓటర్ల పాత్ర కూడా 2029 ఎన్నికల్లో ప్రధానంగా ఉంటుంది.రాజకీయంగా చూస్తే ప్రతి పార్టీ తన బలం, బలహీనతలను విశ్లేషించుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పని చేసే పార్టీకి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకా ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ, ఇప్పటి చర్యలు భవిష్యత్తు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2029లో ఏ పార్టీ ముందుంటుందో చెప్పడానికి సమయం ఇంకా ఉంది, కానీ సన్నాహాలు మాత్రం వేగంగా కొనసాగుతున్నాయి.

# ఆదర్శంగా ఎమ్మెల్సీ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ.. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అత్యున్నత వేదిక. కానీ, దురదృష్టవశాత్తూ అది ఇప్పుడు ‘గిఫ్ట్ కూపన్ల’ కోసం ప్రజాప్రతినిధులు ఎగబడే సంతగా మారిందా? అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన నేతలు, లక్ష రూపాయల ఉచిత వోచర్ల కోసం చేతులు చాచడం చూస్తుంటే.. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. ఈ చీకటి రాజకీయంలో ఒకే ఒక్కడు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, అందరికీ ఆదర్శంగా నిలిచారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. కొత్త అప్పు పుడితేనే పాత అప్పుకు వడ్డీ కట్టే దుస్థితి. సామాన్యుడిపై పన్నుల భారం, నిరుద్యోగుల ఆకలి కేకలు, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ ఫలాలు.. ఇన్ని సమస్యల మధ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజాప్రతినిధులందరికీ తలా రూ. 1,00,000×× విలువైన షాపింగ్ కూపన్లు పంచడం ఏ రకమైన పరిపాలన?ప్రభుత్వ ఖజానా అంటే పాలకుల సొంత ఆస్తి కాదు, అది సామాన్య పౌరుడు చెమటోడ్చి కట్టిన పన్ను డబ్బు. ఆ డబ్బుతో ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు లక్షల రూపాయల ‘నజరానాలు’ ఇవ్వడం అనైతికం మాత్రమే కాదు, అప్రజాస్వామికం కూడా.అసెంబ్లీలో అడుగుపెట్టిన వారిలో అత్యధికులు వందల కోట్ల ఆస్తులున్న వారే. వారి కార్లు, వారి విలాసాలు, వారి జీవనశైలి సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉంటాయి. అలాంటి వారు కూడా, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే లక్ష రూపాయల వోచర్ కోసం క్యూ కట్టడం చూస్తుంటే.. వారి ఆశకు అంతం లేదా అనిపిస్తోంది. సొంతంగా లక్ష రూపాయల వస్తువులు కొనుక్కునే స్తోమత వీరికి లేదా? రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పుడు ‘మాకు ఈ వోచర్లు వద్దు, ఆ డబ్బును పేదలకో, పాఠశాలలకో ఖర్చు చేయండి’ అని చెప్పే దమ్ము ఒక్కరికైనా ఉందా?అందరూ ఆశకు దాసోహమన్న వేళ, గురుమూర్తి మాత్రం తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేదు. చేతికి అందిన కూపన్‌ను నిర్మొహమాటంగా తిరస్కరించి, వెనక్కి ఇచ్చేసి.. రాజకీయ యవనికపై ఆదర్శంగా నిలిచారు. “రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇలాంటి అనవసర వ్యయాలు ఎందుకు? ప్రజల సొమ్ముతో మాకు విలాసాలు అవసరమా?” ఆయన అడిగిన ఈ ఒక్క ప్రశ్న.. మిగిలిన ప్రజాప్రతినిధుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఆయన తిరస్కరించింది కేవలం ఒక కూపన్‌ను మాత్రమే కాదు, వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన ‘అవినీతి’, ‘అనవసర వ్యయ’ సంస్కృతిని!ఈ ఉదంతం ద్వారా పాలకపక్షం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అసలు బడ్జెట్ సమావేశాల పేరిట ఇలాంటి కూపన్ల సంస్కృతిని ప్రవేశపెట్టడం వెనుక ఉద్దేశం ఏమిటి? ప్రజాప్రతినిధులను సంతృప్తి పరచడమే పాలన అని భావిస్తున్నారా? 200 మందికి పైగా సభ్యులకు లక్ష రూపాయల చొప్పున అంటే.. కోట్ల రూపాయల ప్రజాధనం గాలిలో కలిసిపోయింది. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పుడు పొదుపు పాటించాల్సింది పాలకులు. కానీ ఇక్కడ వేలితో చూపిస్తూ, నోటితో పొదుపు మంత్రాలు చదువుతూ.. చేతులతో మాత్రం ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారు.బొర్రా గోపిమూర్తి కేవలం ఒక ఎమ్మెల్సీ మాత్రమే కాదు, ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శ పాఠం. ఆయన చూపిన బాటలో నడవడానికి ఏ ఒక్క ఎమ్మెల్యేకైనా మనసు వస్తుందా? ప్రజాధనాన్ని కాపాడటమే అసలైన దేశభక్తి అని ఆయన నిరూపించారు.

## ఉద్యానవనంగా మార్కాపురం జిల్లా

-మొదటిపేజీ తరువాయి

వేగంగా పూర్తిచేయాలని నిర్దేశించారు. సొరంగాలలో జరుగుతున్న పనులపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు పురోగతిపై ఆరాతీశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

**వచ్చే ఎన్నికల్లో నూరుశాతం స్ట్రైక్‌రేట్**

అనంతరం మార్కాపురం ప్రజా వేదిక సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారుచేస్తామని తెలిపారు. ఈ ఏడాది వెలిగొండ ప్రాజెక్టుపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టుకు మొత్తం రూ.9 వేల 81 కోట్లు కావాలన్నారు. ఇప్పటివరకు తాము రూ.5 వేల 455 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వెలిగొండను 2 దశల్లో పూర్తి చేయాలని సీఎం నిర్ణయించామన్నారు. వెలిగొండ పూర్తి అయితే మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు ఎంతో లాభం కలుగుతుందన్నారు. ఉదయగిరి, బద్వేలుకు కూడా నీళ్లు వెళ్తాయన్నారు. నల్లమలసాగర్‌కు గోదావరి నీరు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. “మార్కాపురం జిల్లా ప్రజలు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని అప్పుడు కోరా. రాష్ట్రానికి మేలు చేసేందుకే పవన్ కల్యాణ్, నేను కలిశాం. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు మనదే హవా. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాల్లో నూరుశాతం స్ట్రైక్‌రేట్ కావాలి. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా, మాట నిలబెట్టుకున్నా. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా, చేశా. పోలవరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుంది. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పా, మాట నిలబెట్టుకున్నా. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు ఇచ్చాం.” అని చంద్రబాబు తెలిపారు. “ 3 వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చా. 1995లోనే మార్కాపురం ప్రజల కష్టాలు చూశా. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయి. 2014–19 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించాం. 2019–24 మధ్య వెలిగొండ పనులు మూలన పడ్డాయి. వెలిగొండ వల్ల 4.35 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు ఎంతో లాభం. ఇక్కణ్నుంచి ఉదయగిరి, బద్వేలుకు కూడా నీరు వెళ్తాయి. వెలిగొండ పనులు పూర్తయ్యాయని అప్పటి సీఎం ప్రారంభించారు. 2020లోనే వెలిగొండ పూర్తవుతుందని చెప్పి మిమ్మల్ని మోసం చేశారు.” – సీఎం చంద్రబాబు

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఇద్దరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాను ఆపేశామని, ప్రత్యామ్నాయాల ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. రాజమహేంద్రవరం పాల ఘటనలో బాధితులు నిరంతర వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికారులు తెలిపారు. పాల శాంపిళ్లను ఇప్పటికే ల్యాబ్?కు పంపామన్నారు. శాఖపరంగా దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఇప్పటికే ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ఘటనలో పాలు సరఫరా చేసిన గణేష్?ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు విచారణాధికారి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. శ్రీకాకుళంలో మూడు రోజుల్లో 76 అతిసారం కేసులు నమోదయ్యాయి. అతిసారం ప్రబలటంపై సీఎం చంద్రబాబు మంగళవారం కూడా రెండుసార్లు జిల్లా అధికారులతో సమీక్షించారు. వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరామర్శించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున 10 లక్షల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అతిసారం ప్రబలడానికి తాగునీరు, కలుషితం కావడమే కారణమని అధికారులు అవమానిస్తున్నారు. ఇటీవల నగరంలోని కొన్ని వీధుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పైపులైన్లు పగటటంతో వాటిలోకి మురుగు నీరు చేరిందని భావిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు: శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మంత్రి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

## రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే వైసీపీ పనిగట్టుకుని అబద్ధాలు ప్రచారం చేస్తోంది

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఆ విషయాన్ని తట్టుకోలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిగట్టుకుని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు నేడు పూర్తికావస్తున్నాయని అన్నారు. రాజధాని లేని రాష్ట్రం అనే నిందను పోగొట్టి, ప్రజలందరూ మెచ్చే రాజధానిని నిర్మిస్తుంటే ప్రజల దృష్టిని మరల్చడానికి సాక్షి టీవీ, పేపర్లను వాడుకుని వైసీపీ నాయకులు సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందనే విషయం చిన్నా పెద్దా అందరికీ తెలిసిపోయిందని అన్నారు. పామాయిల్, కెమికల్స్ వాడి నెయ్యిని అపవిత్రం చేసిన విషయం సిట్ (సిట్), సీబీఐ విచారణల్లో తేలిందని అన్నారు. ఇంత పాపం చేసినా భయం లేకుండా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం దారుణమని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వారి ముఖ్య నాయకులకు హిందూ సంప్రదాయాల మీద గానీ, దేవుడి మీద గానీ కనీస భక్తి లేకపోవడమే దీనికి కారణమని ఆరోపించారు. మీ దగ్గర నిజం ఉంటే, ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ చేశారు. వారి మాటల్లో నిజం లేదు కాబట్టే అసెంబ్లీకి రాకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ‘ఎక్స్’ ద్వారా, సొంత మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మీరు రేపు ప్రజల్లోకి వెళ్లి పోటీ చేసే పరిస్థితి కూడా లేదని, కేవలం తాడేపల్లి కుర్చీల కోసమే మీరు కొట్టుకుంటారని విమర్శించారు. నెయ్యి సేకరణపై కూడా వైసీపీ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నందిని డైరీకి 40 లక్షల లీటర్ల ఆర్డర్ ఇచ్చామని, మొత్తం నెయ్యి అవసరంలో 62 శాతం నందిని, మదర్ డైరీల నుంచే సేకరిస్తున్నామని అన్నారు. మిగిలిన టెండర్లు ఇందాపూర్, సంఘం డైరీలకు దక్కాయని వెల్లడించారు. ఎన్డీడీబీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ ఉన్న ల్యాబొరేటరీల పరీక్షల తర్వాతే నెయ్యిని అనుమతిస్తున్నామని అన్నారు. పదేళ్ల క్రితం ఉన్న ధరలకే ఇప్పుడు కూడా నెయ్యి రావాలని కోరడం మీ తెలివితక్కువతనానికి నిదర్శనమని విమర్శించారు. మీ భారతీ సిమెంట్ వంటి ఇతర వస్తువుల ధరలు పెరిగినట్టే, నెయ్యి ధరలు కూడా పెరుగుతాయని తెలియదా? అని ప్రశ్నించారు. “కల్తీ నెయ్యి తినడం వల్ల మీకు బుద్ధిమాన్యం వచ్చిందేమో అనిపిస్తోంది. భక్తుల నమ్మకాన్ని కాపాడటం కోసం భవిష్యత్తులో ఎటువంటి కల్తీకి తావులేకుండా టీటీడీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ‘స్టేట్ ఆఫ్ ఆర్ట్’ ల్యాబొరేటరీని ఏర్పాటు చేశాం. ఇప్పుడు ప్రతి ట్రక్కు నెయ్యిని క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాతే లడ్డూ తయారీకి అనుమతిస్తున్నాం. భక్తుల నమ్మకాన్ని కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం. రాజశేఖర్ రెడ్డి గారు ఏడుకొండలను దివ్యక్షేత్రంగా చేశారని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు అసలు విషయాన్ని దాచేశారు. 2005లో జీవో నెంబర్ 338 ద్వారా తిరుమల పరిధిని కేవలం రెండు కొండలకే పరిమితం చేయాలని చూసింది వాస్తవం కాదా?” అని నిలదీశారు.

# చట్టపరంగా సరైంది కాదు

**జర్నలిస్టులు తమ విధులు నిర్వహిస్తూ వార్తలను కవర్ చేస్తున్న సమయంలో పోలీస్‌లు మాన్‌హ్యాండ్లింగ్ (బలవంతంగా తోసివేయడం, కొట్టడం, అడ్డుకోవడం) చేయడం చట్టపరంగా సరైంది కాదు.**

**చట్టం అందరికీ సమానమే --- జర్నలిస్టులకు కూడా రక్షణ ఉంటుంది.**

**రాజ్యాంగ హక్కు**

Constitution of India -- Article 19(1)(a) ప్రకారం అభివ్యక్తి స్వేచ్ఛ హక్కు ఉంది. మీడియా కార్యకలాపాలు ఈ హక్కులో భాగమే.
పోలీస్‌లు మాన్‌హ్యాండ్లింగ్ చేస్తే వర్తించే సెక్షన్లు
Indian Penal Code (IPC) / Bharatiya Nyaya Sanhita (BNS) ప్రకారం (ప్రస్తుతం BNS అమల్లో ఉంది; పాత కేసుల్లో IPC సెక్షన్లు కనిపించవచ్చు)
Section 323 IPC / సంబంధించిన BNS సెక్షన్ -- స్వచ్ఛందంగా గాయపరచడం (Voluntarily causing hurt)
Section 341 IPC -- తప్పుగా అడ్డుకోవడం (Wrongful restrain)
Section 352 IPC -- దాడి లేదా క్రిమినల్ ఫోర్స్ వినియోగం
Section 166 IPC -- అధికార దుర్వినియోగం (Public servant disobeying law) మరో చట్ట పరిరక్షణ
Press Council Act ప్రకారం మీడియా స్వేచ్ఛకు రక్షణ ఉంది.కోర్టులు పలుమార్లు మీడియా పనిలో అనవసర జోక్యం చేయకూడదని తీర్పులు ఇచ్చాయి. జర్నలిస్టులు చేయాల్సినవిఘటనను వీడియో/సాక్ష్యాలతో రికార్డ్ చేయాలి.సంబంధిత పోలీస్ అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి.హ్యూమన్ రైట్స్ కమిషన్ లేదా కోర్టును ఆశ్రయించవచ్చు.ప్రెస్ అసోసియేషన్/యూనియన్ ద్వారా లీగల్ సపోర్ట్ పొందవచ్చు.= డా. ప్రతాప్ ఆరికొండ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ప్రొద్దటూరు.& జర్నలిస్ట్!

# నూతన వధూవరులను ఆశీర్వదించిన.మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణానికి చెందిన ప్రగతి విద్యాలయం అధినేత కొప్పోలు ప్రభాకర్ గారి కుమారుడు సందీప్, సుష్మ ల వివాహ వేడుక బుధవారం కనిగిరి లోని పవిత్ర ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, కదిరి రమణయ్య,మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఐ వి నారాయణ, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన.మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణానికి చెందిన భైరపు కృష్ణ గారి కుమార్తె సుప్రజ, హేమంత్ కుమార్ ల వివాహ వేడుక బుధవారం కనిగిరి లోని ఏటీఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,పట్టణ అధ్యక్షులు సిరుప గోవర్ధన్ రెడ్డి ,కదిరి రమణయ్య,కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి,సర్పంచ్ రవీందర్ రెడ్డి ,బొట్టు శ్రీను,సూరసాని మోహన్ రెడ్డి,కటికల వెంకట రత్నం,సూరసాని నరసారెడ్డి ,మడతల వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె ఆర్డీవో గా నరేంద్రనాథ్ రెడ్డి.



**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి )25 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె నియోజకవర్గ ఆర్డీవో గా నరేంద్రనాథ్ రెడ్డి నూతన ఆర్డీఓగా బుదవారం బాధ్యతలు స్వీకరించారు జిల్లా అధికారులు నరేంద్రనాథ్ రెడ్డిని బనగానపల్లె ఆర్డీఓగా నియమించడంతో ఈమేరకు అయన భాధ్యతలు స్వకరించారు బనగానపల్లె నియోజకవర్గ కోసం తనవంతు కృసి చెస్తననితెలిపారు

# ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మరుట్ల 2 వైసిపి నాయకులు

**ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అనంతపురంలోని విశ్వేశ్వర్ రెడ్డి గారి నివాసంలో వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు తదనంతరం అనంతపురం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దగ్గర విద్యార్థి విభాగం నాయకులు నవీన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సన్ని హితులు పెద్ద ఎత్తున హాజరై విశ్వేశ్వర్ రెడ్డి గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న



కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు,పరమేశ్వర్ రెడ్డి, నీలకంఠ



రెడ్డి,బోయ ఎర్రిస్వామి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

**వెలిగండ్ల ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** ఐ సిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీలకు కనీస వేతనంరూ 26వేలు ఇవ్వాలని ,సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల సందర్భంగా బుధవారం వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయము నందు డిమాండ్లతో కూడినప్లే కార్డులు పట్టుకొని, రిలే దీక్షలకు కూర్చున్న వర్కర్లు అనిశెట్టి నారాయణమ్మ, అరుణ, రెడ్డెం తిరుపతమ్మ, తాతపూడి జయ ప్రమీల, ఎం పార్వతి, వెంకట శ్రీలక్ష్మి, నేరెళ్ల మాధవిలకుప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ పూలమాలలువేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఐసిడిఎస్ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన నేటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదని, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని తెలిపారు. ధరలో విపరీతంగా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు మార్చి 2న విజయవాడ అలంకార్ సెంటర్



ధర్నా చౌకలో జరిగే మహాధర్నాలు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దీక్షలకు జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు గత ప్రభుత్వంలో అంగనవాడేలు తమ సమస్యలు పరిష్కరించాలని 42 రోజులపాటు దీక్షలు చేసినట్లు తెలిపారు ఆ సమయంలో అప్పటి ప్రతిపక్ష నేటి కూటమి నాయకులు అంగన్వాడీలకు జీతాలు పెంచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ హామీ ఇ ప్పటికీ నెరవేరలేదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు బడ్జెట్



సమావేశాలు ముగింపు లోపు పరిష్కరించాలని వారన్నారు. లేకపోతే 26 ,27 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహిస్తామని ,. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే మార్చి 2న జరగనున్న చలో విజయవాడకు అంగన్వాడీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మార్చి 2 చలో విజయవాడ ధర్నాకువెళ్లటానికి డిమాండ్ తో కూడిన వినత పత్రం ప్రాజెక్టు కార్యాలయం సీనియర్ సహాయకులు కె చాందిని కి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు గొర్రె ముచ్చు సలోమి, శారదా దేవి, రెడ్డెం సరస్వతి, హుస్సేనమ్మ, రాధమ్మ, నారాయణమ్మ, ఆదిలక్ష్మమ్మ తదితరులుపాల్గొన్నారు.

# చంద్రబాబు సంక్షేమ పథకాలు ఇవ్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్యే కదిరి**

**కనిగిరి ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** చంద్రబాబు సంక్షేమ పథకాలు ఇవ్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కదిరి బాబురావు అన్నారు. బుధవారం శీలంవారిపల్లి గ్రామం లోని ఆయన కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ప్రతి మహిళకూ నీకు 18000 వేలు, నీకు 18000 వేలు, నీకు 15000 వేలు,అని చెప్పి ఇప్పుడు ప్రజల్లో ధైర్యంగా తిరగలేక ముఖం చాటెస్ట్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను మోసం చేస్తుంది, రైతులకు యూరియా ఇవ్వలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నారనిజగన్ మెహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పుష్కళంగా ఎరువులు, విత్తనాలు అందించారు పేర్కొన్నారు.జగన్ మోహన్ రెడ్డి గారి పరిపాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు గడప వద్దకే చేర్చామని గ్రామాల్లో ప్రజలు మాకు ఒక పెన్షన్ తప్ప మరే పథకం రావటం లేదని మా వద్దకు వచ్చి విలపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి 24 గంటలూ మద్యం అందు బాటులో ఉండడం, డోర్ డెలివరీ చేయడం తప్ప మరే హామీ నెరవేర్చలేదని తెలిపారు.కుటమి పాలనలో పథకాలు అందక నిరుపేదలు అలమటిస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని ఎందుకు గెలిపించుకోలేక పోయమా అని ఈ రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారు.కూటమి ప్రభుత్వం లో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో దమ్ముంటే గ్రామ, వార్డు సచివాలయాలలో జాబితా ప్రచురించాలని డిమాండ్ చెశారు.జగన్ మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చి పేద విద్యార్థులను డాక్టర్లను చెయ్యాలని చుస్తే, వాటిని ప్రవేట్ పరం చేసి లబ్ధి పొందాలని చూసిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు.మత పరమ పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డును కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారు.వచ్చే ఎన్నికల్లో తిరిగి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయం, జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం .ఈ కార్యక్రమం లో ఇరగని చలపతి రావు, మాజీ ఎంపీటీసీ లు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, సర్పంచ్ షేక్ బుజ్జి, మస్తాన్ రెడ్డి, నున్నా నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.హెచ్. డి. ఈ అధికారిణిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని చేసిన వ్యాఖ్యలను పీలేరు సీఐ వెంటనే ఉపసంహరించుకోవాలి



**పీలేరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** పీలేరు పట్టణంలో జరుగుతున్న ఆర్ఓబీ పనులు నిర్లక్ష్యంగా సాగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఆందోళనకరం. రోడ్లు దెబ్బతినడం, దుమ్ము--మట్టి సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు మరియు వ్యాపా రులకు కలుగుతున్న నష్టాలపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకో కపోవడం బాధాకరమని తక్షణమే సంబంధిత అధికా రులు స్పందించి ఆర్ ఓ బి పనులు పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులపై కేసులు పెడతామని పోలీసు అధికారులు బహిరంగంగా హెచ్చరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రజల సమస్యలను వినిపించడం నేరం కాదు. ప్రజల తరపున మాట్లాడే అధికారులను బెదిరించడం సరైన విధానం కాదన్నారు.పీలేరు పట్టణంలో జరుగుతున్న ఆర్ఓబీ పనులను సంబంధిత అధికారులు వెంటనే సమీక్షించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు నిర్వహించాలి. భద్రతా చర్యలు, ప్రత్యామ్నాయ రహదారులు, దుమ్ము నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి.అలాగే ఆర్. ఓ.బి పనులను సమీక్షించడానికి వచ్చిన ఎన్ హెచ్ డి ఈ మహిళా అధికారిణిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని చేసిన వ్యాఖ్యలను పీలేరు సీఐ వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. అధికారులు, పోలీసులు పరస్పర సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.గతంలో అనేక మార్లు పీలేరు పట్టణంలో జరుగుతున్న ఆర్ఓబి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను, సంబంధించిన అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశామని తెలిపారు.ఎన్‌హెచ్‌డీఈ మహిళా అధికారిణిని పీలేరు సిఐ బహిరంగంగా ప్రజల ముందు, సహచర ఉద్యోగుల సమక్షంలో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని హెచ్చరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. విధి నిర్వహణలో ఉన్న ఒక మహిళా అధికారిణిని ఈ విధంగా అవమానపరిచేలా మాట్లాడడం అనుచితం మరియు బాధాకరం అన్నారు .ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పరస్పర గౌరవంతో పని చేయాలి గానీ, బహిరంగంగా అవమానించే విధంగా ప్రవర్తించడం సరైనది కాదన్నారు.సంఘటనపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# శ్రీ అష్టలక్ష్మి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి మూడవ వార్షికోత్సవం సందర్భంగా





**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =25( యస్.భాస్కర్ రిపోర్టర్ ) :**కోవెలకుంట్ల పట్టణంలో వేలసిన శ్రీఅష్టలక్ష్మి కళ్యాణవెంకటేశ్వరస్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు,అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు, కోవెలకుంట్ల మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి గారు.....శాలువా కప్పి పూలమాలతో సత్కరించిన ఆలయ కమిటీ నిర్వాహకులుఈ కార్యక్రమంలో. పాల్గొన్న వారు వైఎస్ఆర్సిపి నాయకులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి , వెలగటూరు సర్పంచ్ లక్కిరెడ్డి వెంకట సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయక్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దండు మధు, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ఎల్ఐసి రామ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

### కార్యకర్తలే వైసిపి పార్టీ బలం
### కష్టపడిన ప్రతి కార్యక్రమం గుర్తిస్తాం
### ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి
### పార్టీ సంస్థాగత నిర్మాణంపై మండల స్థాయి విస్తృత సమావేశం

**హొళగుంద, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ – :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని వైసిపి సత్తా చాటుదామని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి వైసిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం హొళగుంద మండల కేంద్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా అధ్యక్షతన వైసీపీ నాయకులు కార్యకర్తలతో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ నుండి ఇప్పటి వైస్సార్సీపీ పార్టీ వరకు హొళగుంద మండల ప్రజలు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని వైసిపి పార్టీకి మెజారిటీ ఇస్తూనే వచ్చారన్నారు. హొళగుంద మండల ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారనీ,. సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఎక్కువ మెజార్టీ ఇచ్చిన మండలం హొళగుందనే అని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో వైసిపి పార్టీ తరపున బలపరిచిన సర్పంచులు మరియు ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్య ర్థుల ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామా ల లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కలిసికట్టుగాసర్పంచులను ఎంపిటిసి లను గెలిపించాలని అని కోరారు. కష్టపడిన ప్రతి కార్య కర్తను నేను గుర్తించి రాబోయే రోజుల్లో నేను న్యా యం చేస్తానని ఈ సభ ము ఖంగా హామీ ఇస్తున్నాను అని అన్నారు. ఆలూరు నియోజక వర్గంలో ప్రధానంగా రెండు సమస్యలు త్రాగునీరు మరియు రోడ్డు బాగు చేయాలని అధినా యకుడు వైస్ జగన్ మోహన్ రెడ్డికి చెప్పానని అన్నారు, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా జగన్ ముఖ్య మంత్రి అవ్వగానే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన తప్ప సంక్షేమ పాలన లేద న్నారు. సూపర్ సిక్స్ హామీల ఊసే లేదనీ,,సూపర్ సిక్స్ హామీ లు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా,జిల్లా ఉపాధ్యక్షుడు గిరి,నాయకులు శేషప్ప,ఈసా,పకీరప్ప, రహంతుల్లా, షేక్షా వలి,మంత్రిస్వామి, కృష్ణయ్య,చంద్ర,శ్రీనివాస్‌రెడ్డి,యువనాయకులుకొండా అమరేష్,లక్ష్మణ,రవి,నాయకులు,కార్యకర్తలు,పెద్దసంఖ్యలోపాల్గొన్నార




# వంకపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలి

### పంచాయతీ అభివృద్ధి అధికారికి వినతిపత్రం ఇచ్చిన ముస్లిం మైనారిటీలు

**హొళగుంద, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద గ్రామంలోని ముస్లిం మైనారిటీల స్మశాన వాటికకు ఉత్తర దిశన వున్న వంకపై కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలని ముస్లిం మైనారిటీలు బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సల్ఫియా మసీదు (బస్టాండ్ మసీదు) వెనుక భాగములో వున్న మైనారిటి యొక్క స్మశాన వాటికకు ఉత్తర దిశన వున్న వర్షపు నీరు పారె వంకపై పంచాయితీకి చెందిన బంకులు మరియు ప్రవేట్ బంకుల వ్యక్తులు వారి హద్దులు దాటి వంకపై పూర్తిగా కబ్జా చేసి ఈ వంకపై శాశ్వత మరియు తాత్కాలిక అక్రమ కట్టడాలు చేయడం జరిగిందని తెలిపారు. ఇలా వంకపై అక్రమ కట్టడాలు చేయడం వల్ల ఈ వంక చెత్తా చెదారంతో మరియు జంతు కళెభారలతో వేరుకు పోయి దాని వల్ల వెలువడే దుర్వాసన వల్ల ముస్లిం మైనారిటీలకు నమాజ్ చేయు సమయంలో చాలా ఇబ్బంది కరంగా మారిందని, భారీ వర్షాలు వడినప్పుడు ఈ వంకలో బ్లాక్ ఏర్పడి వర్షపు నీరు మైనారిటి యొక్క స్మశాన వాటికలో చేరడం వల్ల చిన్న చెరువును తలపిస్తూందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు ముందే ఈ విషయంపై పంచాయితి వారికి అర్జి ఇచ్చినప్పటికి వీటి పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకొనలేదనీ అన్నారు. పంచాయతీకి చెందిన బంకుల వేలంపాట త్వరలోనే జరగనున్న నేపథ్యంలో వంకపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న శాశ్వత మరియు తాత్కాలిక అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోళగుంద జమీయతే అహలే హదీస్ అధ్యక్షులు సాదిక్,ఉపాధ్యక్షులు వలి,అబ్దుల్ సుభాన్, మసీదు కమిటీ సభ్యులు అమీన్,టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్,మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహబూబ్ బాషా ,తన్వీర్,షబ్బీర్,జిక్రియ,లతీఫ్,వలి బాషా,తాహెర్, ముజమ్మిల్ తదితర ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.




# విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి

### కళాశాలలో వర్క్ షాప్ ను ప్రారంభించిన కరస్పాండెంట్ శ్రీ కేసీ హరికుమార్



**గుంతకల్లు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వెళితే గొప్ప అవకాశాలు దక్కుతాయని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసీహరి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశా లలో "డిజైన్ యువర్ డెస్టినీ " ది ఆర్ట్ ఆఫ్ ఐడియా జనరేషన్ అండ్ బిజినెస్ బిల్డింగ్ 'అనే అంశంపై వర్క్ షాప్ ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న కరస్పాండెంట్ కేసి హరికుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యసాధనకు ప్రణాళిక బద్ధంగా శ్రమించాల్సి ఉందన్నారు. చురుకుదనం, దూసుకుపోయే తత్వమే ఆయుధాలుగా మలుచు కోవాలని ఆయన సూచిం చారు. సాంకేతికత రోజురోజు కు సరికొత్త పుంతలు తొక్కు తోందని, అందుకు అనుగుణం గా విద్యార్థుల ఆలోచన విధానం ఉండాలన్నారు. వినూత్నమైన ఆలోచనలతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించే సమయంలో లక్ష్యసాధనకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొనే సామర్థ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవలసి ఉంటుందన్నారు. ఆలోచన లను వ్యాపార అవకాశాలుగా మార్చుకొని వ్యక్తిగత వికాసం, కెరీర్ వృద్ధి, లక్ష్యసాధన పై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నా లజీ పై అవగాహన పెంపొందిం చుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తును మెరుగుపరుచు కోవడానికి తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని దాని ద్వారా సొంత జీవితాన్ని రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రేరణాత్మక వక్తగా డాక్టర్ ఆర్. వరప్రసాద్ వ్యవహరించారు. ఈ సెషన్ లో రోల్ ప్లేస్ మరియు కేస్ స్టడీస్ ద్వారా ఆలోచనలను సృష్టించే పద్ధతులను ఆచర ణాత్మకంగా వివరించారు. వివిధ విభాగాల నుండి 40 మంది విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు టి వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజ కవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** ఈ రోజు గొల్లపూడి గ్రామంలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ గారి తండ్రి తలశిల చంద్రశేఖర్ రావు గారు ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుమారుడు రఘురామ్ గారిని పరామర్శించి చంద్రశేఖర్ రావు గారి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరు మురళీకృష్ణంరాజు ఆయనతోపాటు పలువులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొనడం జరిగింది

# డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలను విడుదల చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య




**గుంతకల్లు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్లు నందు బుధవారం డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య మరియు కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఆర్. నాగరాజు తమ కళాశాల మొదటి సంవత్సరం రిజల్ట్ అనౌన్స్మెంట్ ప్రక్రియను విద్యార్థులు, అధ్యాపకుల ఆనందోత్సాహాల మధ్య విడుదల చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల ప్రతిభ ను, అధ్యాపకుల కృషిని కళాశాల ప్రిన్సిపల్ కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈరోజు శుభదినం అని, కళాశాల అటానమస్ స్టేటస్ పొందిన తరువాత రెండవ సారి ఫలితా లను విడుదల చేయడం ఆనం దంగా ఉందని పేర్కొన్నారు. పరీక్ష ఫలితాల గురించి మాట్లాడుతూ మొత్తం 281 మంది పరీక్ష రాయిగా 222 మంది అనగా 79.00% ఉత్తీర్ణత చెందారని, బిఏ ఆనర్స్ లో 41 మందికి గాను 26 మంది (63.41%), బీకాం ఆనర్స్ లో 114 మంది గాను 85 మంది (74.56%) మరియు బిఎస్సి ఆనర్స్ లో 126 మంది గాను 111 (88.10%) మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే కాలేజ్ టాపర్స్ ఎం. శ్రీనిజ, వై. విష్ణు, ఎ. చందిక దేవి, ఎస్. సాదిక బానులను అభినందించారు. వివిధ విభాగాలలో అత్యధిక మార్కులు పొందిన టాపర్స్ కు బహుమతి అందజేశారు. అలాగే కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఫలితాలు గురువారం నుంచి కళాశాల వివిధ విభాగాలలో అందుబాటులో ఉంటాయని, రీవాల్యుయేషన్, పర్సనల్ వెరిఫికేషన్ కు సంబంధించి మర్చి నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఒక్కొక్క పేపర్ కు రూ. 300 చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ. రవి శంకర శర్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినే షన్స్ డాక్టర్. ఆర్. నాగరాజు, తదితర అధ్యాపకులు, విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అతి తక్కువ సమయంలో ఫలితాల ను విడుదల చేసినందుకుగా ను ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.

# ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ) గుంటకల్‌లో కుట్టు మరియు ఎంబ్రాయిడరీ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుక ఘనంగా నిర్వహణ



**గుంతకల్లు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ) గుంటకల్‌లో జెండర్ ఇన్‌క్లూజన్ అండ్ ఈక్విటీ (జిఐఈ) కార్యక్రమం పరిధిలో 4 ఫిబ్రవరి నుండి 23 ఫిబ్రవరి వరకు నిర్వహించిన 15 రోజుల కుట్టు మరియు ఎంబ్రాయిడరీ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకను బుధవారం కళాశాల రూసా హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థినులు స్వయంగా కుట్టిన దుస్తులను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకు న్నారు. శిక్షణ కాలంలో వారు బ్లౌజ్‌లు, చుడిదార్‌లు, స్కర్ట్‌లు మరియు ఎంబ్రాయిడరీ డిజైన్‌లను నేర్చుకుని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి యాక్సిస్ పాయింట్ సంస్థ తరపున జిల్లా ఇన్‌చార్జ్ మరియు టెక్నికల్ ట్రైనర్ శ్రీ చరణ్ కుమార్ హాజరై విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య, కోర్సు కోఆర్డినేటర్ బి. వాణిశ్రీ, పి.ఎం. ఉషా కోఆర్డినేటర్ శ్రీ ఎ. రవిశంకర్ శర్మ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు స్వయం ఉపాధి దిశగా ముంద డుగు వేయగలరు" అని తెలిపారు. చరణ్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థినులు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించాలని" సూచించారు. కోర్సు కోఆర్డినేటర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ, "ఈ 15 రోజుల శిక్షణ విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది" అన్నారు. పి.ఎం. ఉషా కోఆర్డినేటర్ ఎ. రవిశంకర్ శర్మ మాట్లాడుతూ, "ఇలాంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయి" అన్నారు. ముగింపుగా విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# దివ్యాంగులకు గుడ్ న్యూస్

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి.పిబ్రవరి =25( యస్.భాస్కర్.**:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు గుడ్ న్యూస్ తెలపింద్ది ఇంద్రధనుస్సు పథకం కింద దివ్యాంగులకు ఉచ్చిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించింది 40/:శాతం పైగా వైకల్యం ఉన్న వారికి వర్థింపు 5 రకాలు APSRTC బస్సులో పూర్తిగా ఫ్రీ ప్రీమియం సర్వసుల్లో50 %రాయితీ కొనసాగింపు ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి

# రైతు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి



**గుంతకల్లు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** రైతు సంఘం ఆధ్వర్యంలో 6 వ రోజు సామూహిక దీక్షలు రైతు సంఘం నాయకులు పి రాము రాయల్ అధ్యక్షతన దీక్షలకు సంఘీభావం తెలిపిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి. జగదీష్ , గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి మరియు వారి మిత్ర బృందం మరియు బిజెపి పార్టీ మండల ఇంచార్జ్ విశ్వనాథ్, గుంతకల్లు మండల ఇంచార్జ్ గుర్రం సూర్యనారాయ ణ సంఘీభావం తెలిపారు. రాగులపాడు కాలువ ద్వారా గుంతకల్లు మండలంలోని చెరువులకు నీరు ఇచ్చి పను లకు నిధులు కేటాయించాలని ఉద్దేశంతో రైతు సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపురం, నల్ల దాసరి పల్లి గ్రామ రైతులు దీక్షలు చేపట్టడం జరుగుతుం ది. ఈ దీక్షలను ఉద్దేశించి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో రైతుల ఆధ్వర్యం లో జరుగుతున్నటువంటి సమస్యను అదేవిధంగా 12 చెరువులకు నీళ్లు ఇచ్చే విధంగా ఇందులో భాగంగా ఇప్పుడు జరుగుతున్నటు వంటి అసెంబ్లీ సమావేశాలలో గుంతకల్లు నియోజకవర్గానికి బడ్జెట్ కేటాయించి 12 చెరువు లకు నీళ్లు అందించే విధంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేపించి పనులను ప్రారంభించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు బి గోవింద్, జయన్న,మందాలప్ప, వీరభద్ర స్వామి,మహేష్, గోపీనాథ్, ఎస్ఎండి గౌస్, దేవేంద్ర, కుళ్లాయప్ప, పుల్లయ్య, ఈశ్వర్, మల్లయ్య, దాసరి శ్రీనివాసులు, గురు స్వామి, అంజి, శివ, మురళీకృష్ణ,ఉమర్ భాషా, నాగరాజ్, అబ్దుల్ బషీద్, బాబురావు,నల్ల దాసరి పల్లి సర్పంచ్ నల్లన్న, నాగిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, శ్రీనివాసులు,బండయ్య, హనుమంతు,గోపాల్ రెడ్డి, తిరుపతయ్య,చెన్నకేశవులు, పెన్నోబ ులేసు, మురళి తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

# కల్తీ పాలు దుర్ఘటన చాలా బాధాకరం

### బాధితులకు అండగా ఉంటా..
### రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 25 ::** తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి లాలా చెరువు సమీపంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో కల్తీ పాలు తాగి తీవ్ర అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరుగురు మృతి చెందాడం, మరో 15మంది చికిత్స పొందుతున్న సంఘటనపై విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు స్పందించారు. ఈ దుర్ఘటన చాలా బాధాకరం మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అదుబాటులో లేనప్పటికీ ఈ సంఘటన పై ఓ ప్రకటన విడుదల చేసారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, దీనికి కారమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. కల్తీ పాలు కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, రామసేన సంస్థ తరుపున తన వంతు సహాయం అందిస్తానని పేర్కొన్నారు.

## రంప ఎర్రంపాలెంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాలకు శ్రీకారం




### - భక్తులకు ఆహ్వానం

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 25 ::** రంప ఎర్రంపాలెం గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి ఘనంగా ప్రారంభమవుతున్నాయి. కీర్తిశేషులు శ్రీ రాజా మధువీటి రామ భూపతి దేవ్, శ్రీమతి సీతాభాయమ్మ పుణ్య దంపతుల దివ్య ఆశీస్సులతో వారి మనవడు శ్రీ వీర ప్రతాప కోరుకొండ సింగుదేవ్ సంతోషి దంపతులు, అలాగే కీర్తిశేషులు శ్రీమతి పెన్మత్స రామ సీత కుమార్తె శ్రీమతి ఇందుకూరి అనంతవల్లి ఉమాదేవి విశ్వనాథరాజు దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు మూడు రోజులపాటు నిర్వహించబడనున్నాయి. ఫిబ్రవరి 27, శుక్రవారం ఉదయం 10 గంటల నుండి ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. శ్రీ దివాణం గారి సంకల్పంతో నిర్మితమైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం రంప ఎర్రంపాలెం గ్రామానికి వరంగా నిలిచింది. భక్తుల న్యాయబద్ధమైన ధార్మిక కోరికలను నెరవేర్చే మహిమాన్విత దైవంగా శ్రీ లక్ష్మీనారాయణులు ప్రసిద్ధి చెందారు. ఈ పవిత్ర కళ్యాణోత్సవాలలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ ధర్మకర్త శ్రీ వీర ప్రతాప కోరుకొండ సింగ్ దేవ్ భక్తులను కోరారు.

ఇట్లు,
ఉంగరాల ఆది విష్ణు
విశ్వహిందూ పరిషత్
రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్

## పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలి



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి25 ప్రజా జ్యోతి :** పాల డైరీ యాజమాన్యం డైరీ వద్ద జాగ్రత్తలు పాటించాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగవల రంగారెడ్డి పేర్కొన్నారు బుధవారం లకిరెడ్డిపల్లి లోని పాల డైరీ కేంద్రాలను ఆయన పరిశీలించారు పాల డైరీలో జాగ్రత్తలు పాటించకపోతే రాజమండ్రిలో జరిగిన సంఘటనలు జరుగుతాయని పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి సంఘటనలు జరగవు అన్నారు అధికారులు పాల డైరీ కేంద్రాలను పరిశీలన చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలు పెరుగు అన్ని ప్రజలకు సక్రమ పద్ధతులు అద్దేటట్టు చూడాలన్నారు.

## శ్రీ యల్లమ్మ జాతర విందులో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**గాలివీడు, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు గ్రామంలో వెలసిన శ్రీ యల్లమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన పలు విందు కార్యక్రమాల్లో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని యర్రయ్యగారిపల్లె, రెడ్డివారిపల్లెకు చెందిన కావలి చెంగయ్య, కావలి రామమోహన్, నారే మల్లికార్జున నాయుడు, నారే నాగార్జున నాయుడు, అంగజాల శివ గార్ల ఆహ్వానం మేరకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి మరియు గ్రామ ప్రజలకు జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన విందులో ఆయన పాల్గొన్నారు. రాయచోటి నియోజకవర్గ టిడిపి శ్రేణులు మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం పనికిరాదు..

- శ్రీకాకుళంలో డయేరియాతో నలుగురి మృతి ,70 మంది అస్వస్థత
- కూటమి ప్రభుత్వం ఏం చేస్తుంది ?
- ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని కూటమి
- రోజురోజుకీ శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా తీవ్రత
- అతిసార వ్యాధి తీవ్రంగా వ్యాపించడం బాధాకరం
- ప్రజలకు ఈ పరిస్థితి రావడం కేవలం ప్రభుత్వ నిర్లక్షమే
- కూటమి పాలనలో నీరు ,పాలు ,మద్యం నెయ్యి అన్నీ కల్తీ
- ప్రజారాజ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- త్రాగునీటి నాణ్యతను పరిశీలించి ,శుభ్రమైన నీటిని సరఫరా చేయాలి
- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించాలి
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అతిసార వ్యాధి రోజురోజుకీ విజృంభిస్తుందని ,ప్రజా ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) అన్నారు. నగరంలో దమ్మల వీధి , కాకి వీధి , గోల్కొండ రేవు , వాంబే కాలనీ ,ఎల్.జి.ఎస్ కాలనీ లలో డయేరియా వ్యాధి బారిన పడి నలుగురు మృతి చెందడం , 70 మంది అస్వస్థతకు గురి కావడం పై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థాయిలో వ్యాధి వ్యాప్తి చెందడానికి కేవలం కూటమి ప్రభుత్వ నిర్లక్షమేనని ఆరోపించారు. రహదారుల మరమ్మత్తుల పనుల వల్ల త్రాగునీరు కలుషితం అవుతుందని తెలిసినా ,ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని సూచిస్తుందన్నారు. త్రాగునీటి సరఫరాలో లోపం ,పారిశుద్ధ్య నిర్వహణలో అధికారుల వైఫల్యం నేడు ప్రజలను మంచాన పడేసిందన్నారు. అతిసార వ్యాధి తీవ్రతతో నలుగురు మృతి చెందిన , 70 మంది అస్వస్థతకు గురైనప్పటికీ ప్రభుత్వం నామమాత్రపు సౌకర్యాలు అందించడం తగదని ప్రశ్నించారు. నాలుగు మంది మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నా ,ప్రభుత్వం మాత్రం ఒక్కరూ లేదా ఇద్దరే మృతి చెందారు అని చెప్పడం దారుణమన్నారు. వ్యాధి విజృంభించకుండా ఉండేందుకు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే త్రాగు నీరు శుద్ధి చేయాలన్నారు. కూటమి పాలనలో త్రాగునీరు , పాలు , మద్యం , నెయ్యి అన్నీ కల్తీ అవుతున్నాయని ,ప్రజల ఆరోగ్యం తో ఆటలాడొద్దని మండిపడ్డారు. విద్యా , వైద్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజారోగ్యం ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని లేనిపోని గొప్పలు చెప్పుకుంటూ స్టిక్కర్లు అంటించడం కాదని ప్రజా సమస్యలపై దృష్టి వహించాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రైతులను , విద్యార్థులను , యువతను , అన్ని వర్గాల ప్రజలకు తన అసమర్థ పాలనతో కూటమి ప్రభుత్వం తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దన్నారు .తక్షణమే స్పందించి డయేరియా బారిన పడిన వారికి మెరుగైన చికిత్సను అందించాలని , చికిత్స పొందుతున్న వారి ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరించాలన్నారు. వీటితోపాటు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేయడానికి కూటమి చేస్తున్న ప్రయత్నమే ఆ ప్రభుత్వానికి వైద్య రంగం పట్ల ,ప్రజల ఆరోగ్యం పట్ల ఎంత నిర్లక్ష్యం ఉందో స్పష్టం అవుతుందన్నారు.

## అనంతపురం నగర పరిసరాల్లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయండి

: అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్
: టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న మంత్రి సవిత



**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి నగరంలో పరిస్థితుల గురించి సభ దృష్టికి తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గంలో ప్రతి ఏటా జనాభా పెరుగుతోందని జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు వచ్చి ఇక్కడ పిల్లల చదువుల కోసం, జీవనోపాధి, ఇతరత్రా వాటి కోసం స్థిరపడుతున్నారు. ఈ క్రమంలో మహిళలు చాలా మంది ఇళ్ల వద్ద ఖాళీగా ఉంటున్నారని, వారికి పని చేయాలన్న ఆశ, అవసరం రెండూ ఉన్నాయన్నారు. మేము ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు చాలా మంది సంక్షేమ పథకాల కంటే ముఖ్యంగా ఉపాధి కల్పించమని అడిగారని గుర్తుచేశారు. చాలా మంది షాపింగ్ మాల్స్, జువెలర్స్ దుకాణాల్లో చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. మహిళలు, తక్కువ చదువులకే ఆపేసిన వారు నగరంలో చాలా మంది ఉన్నారని ఇలాంటి వారి కోసం టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక భారీ టెక్స్ టైల్ పార్క్ అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందని దానికి అనుబంధంగా మరికొన్ని చిన్న పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనుబంధ యూనిట్లు ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయని వివరించారు. నైపుణ్యం ఆధారిత ఉపాధి ద్వారా ఈ ప్రాంతంలోని యువత, మహిళల సాధికారతకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మా జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ కు కూడా విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని అనంతపురం పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు తగిన చర్యలు చేపడుతామన్నారు.

## వైభవంగా చిరంజీవి కోడూరు జాయితాశ్రీ పుష్పాలంకరణ వేడుక

భారీగా హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు



**ఎటపాక, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ డైరెక్టర్ కోడూరు నవీన్ కుమార్తె చిరంజీవి జాయితాశ్రీ పుష్పాలంకరణ వేడుక బుధవారం భద్రాచలంలో అత్యంత వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ శుభకార్యానికి నియోజకవర్గ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేడుకలో పాల్గొన్న ఎటపాక మండల పార్టీ అధ్యక్షులు ఆకుల వెంకటరామారావు (పెద్దోడు), వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు శీలం నాగేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షులు తోట శశి కుమార్, రైతు విభాగం అధ్యక్షులు దారా రమేష్, మండల ప్రచార అధ్యక్షులు ముత్తిబోయిన రాము, మండల ఇంటిలెక్చువల్ అధ్యక్షులు కురినాల విజయ్ కుమార్, గన్నవరం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల దయాకర్, గుండాల గ్రామ కమిటీ అధ్యక్షులు సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు జాయితాశ్రీని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కోడూరు నవీన్ కుటుంబ సభ్యులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. పలువురు స్థానిక నాయకులు, బంధుమిత్రులు హాజరై వేడుకను మరింత శోభాయమానం చేశారు.

## నేటి నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్



**ఎటపాక, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలంలో ఈరోజు (ఫిబ్రవరి 26, 2026) నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మేరకు బుధవారం ఎటపాక జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

**కార్యకర్తల కుటుంబాలకు అండగా పవన్ కళ్యాణ్:** ఈ సందర్భంగా మారాసు గంగాధర్ మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. జనసేన సైనికులు, అభిమానులు మరియు నాయకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**సభ్యత్వం పొందితే కలిగే ప్రయోజనాలు:** క్రియాశీలక సభ్యత్వం పొందిన వారికి పార్టీ తరపున కింది ప్రయోజనాలు అందుతాయని ఆయన వివరించారు:

**ప్రమాద బీమా:** ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే సదరు కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం అందుతుంది.

**వైద్య సహాయం:** ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గాయాల తీవ్రతను బట్టి రూ. 10 వేల నుండి రూ. 50 వేల వరకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది.

పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, నేటి నుంచి మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యే ఈ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని గంగాధర్ కోరారు.

## జీలుగుమిల్లి నూతన తహశీల్దార్‌గా జి.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ..




**ఫిబ్రవరి..25( ?జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి ) :** జీలుగుమిల్లి మండల నూతన తహశీల్దార్‌గా జి.వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు.

**ప్రజా సేవయే లక్ష్యం :** గతంలో జంగారెడ్డిగూడెంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ ( సి ఎస్ డి టి) గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..** మండల ప్రజలకు రెవెన్యూ సేవలను ఎటువంటి ఆలస్యం లేకుండా, పారదర్శకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. భూ సంబంధిత మరియు ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. తొలిసారిగా కార్యాలయానికి విచ్చేసిన వెంకటేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు స్పందించండి..

పంచాయతీకి సహకరించండి
పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్
గ్రామంలో చెత్త సేకరణ గూర్చి ఐ వి ఆర్ ఎస్ పై కాల్స్ అవగాహన



**హొళగుంద, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ -** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజల యొక్క అభిప్రాయాలను ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా సేకరిస్తుందని ప్రజా భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతోందని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా ప్రజలకు కాల్ చేసి వారి నుండి అభిప్రాయాలు సమాధానాలు సేకరిస్తుందని కావున గ్రామ ప్రజలు ఐవిఆర్ఎస్ కాల్స్ కు స్పందించి మీ ఇంటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా అన్న ప్రశ్నకు 1 ఒకటి నొక్కాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రజలు తమ వీధుల్లో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, త్రాగునీటి సరఫరాల అంతరాయం తదితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ




**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి లో నూనెగింజల మిషన్ జాతీయ తేనెటీగల మండలి ఆధ్వర్యంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం నేడు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ శిక్షణ ఏడు రోజులపాటు సాగుతుంది ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 30 మంది రైతులు మరియు విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డా. కె. రాఘవేంద్ర చౌదరి ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవీకే బనవాసి మాట్లాడుతూ తేనెటీగల పెంపకం కేవలం తేనె ఉత్పత్తి కోసం మాత్రమే కాదు, ఇది ఒక సమగ్ర ఆదాయ వనరు. తేనెతో పాటు మైన, రాయల్ జెల్లీ, పోలెన్ వంటి అనేక విలువైన ఉత్పత్తులు మార్కెట్లో మంచి డిమాండ్ కలిగి ఉన్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా శిక్షణ, సబ్సిడీ మరియు ఆర్థిక సహాయం కూడా అందుబాటులో ఉన్నాయి. యువ రైతులు, మహిళా సంఘాలు మరియు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తేనెటీగల పెంపకాన్ని ఒక లాభదాయకమైన అగ్రి-ఎంటర్‌ప్రెన్యూర్‌గా అభివృద్ధి చేసుకోవాలి. ఇది పంటల దిగుబడిని పెంచడమే కాకుండా, స్థిరమైన ఆదాయం మరియు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం చేస్తుంది అని వివరించారు. ఏ.డి.ఏ మొహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. తేనెటీగల పెంపకం చిన్న స్థాయి రైతులకు, యువతకు అనుకూలమైన ఉపాధి మార్గమని, ముఖ్యంగా నూనెగింజల పంటల దిగుబడి పెంపులో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శ్రీ ఏ.ఓ. శివ శంకర్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా రైతులకు ద్వంద్వ లాభాలు కలుగుతాయని, ఒకవైపు పంటల దిగుబడి పెరుగుదల, మరోవైపు తేనె మరియు ఇతర ఉప ఉత్పత్తుల ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. మార్కెటింగ్ విషయంలో రైతులు సమూహాలుగా ఏర్పడి, నాణ్యమైన తేనె ఉత్పత్తి చేసి బ్రాండింగ్ ద్వారా మంచి ధరలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వి. రమేశ్, నైపుణ్య శిక్షకుడు మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధూపదీప పూజా సామాగ్రి పంపిణీ.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని పలు హిందూ దేవాలయాలను గుర్తించి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం ధూప దీపం వెలగాలన్న సదుద్దేశంతో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ నాగమల్లేశ్వరారెడ్డి ధూప దీప పూజా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి దాతల సహకారంతో ఆంధ్రప్రదేశ్లో ఐదువేల దేవాలయాలకు దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో దూప దీప పూజా సామాగ్రిని అందించడం జరుగు తున్నదన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగానే ఈమాసంలో కూడా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిరివెళ్ల మండలంలోని కొన్ని దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. గత ఏడు సంవత్సరాలు నుండి సుమారు 5000 దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గత సంవత్సరం శిరివెళ్ల మండలంలో దాదాపుగా 70 దేవాలయా లకు కార్తీకమాస సందర్భంగా ధూపదీప పూజా సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు అర్చకులుభక్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇద్దరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగ యువతీ యువకులకు ఎన్నికల ముందు హామీలు దండిగా ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు ముఖ్యంగా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ వదులుతామని చెప్పారని అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ రెండు సంవత్సరాలు అవుతున్న ఒక్క నిరుద్యోగికి అయినా నిరుద్యోగ భృతి ఇచ్చారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అలాగే గడిచిన రెండు సంవత్సరాలు పైబడి అవుతున్న ఒక్క జాబ్ కేలండర్ విడుదల చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కనీసం ఈ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో అయినా జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారు అనుకుంటే కేటాయించకపోవడం చాలా దారుణం అన్నారు ఈ లెక్కల ప్రకారం నిరుద్యోగ భృతి ఇంతకు ఇస్తారా లేకుంటే ఇవ్వరా అనేది కూడా నిరుద్యోగులలో అయోమయం లో ఉండే పరిస్థితి నెలకొన్నాయి ఉద్యోగాల కోసం గ్రామీణ ప్రాంత యువతీ యువకులు పట్టణ కేంద్రాలలో కోచింగ్ సెంటర్లలో సంవత్సరాలు తరబడి కోచింగ్ తీసుకుంటూ వేలకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు అటువంటి వారికి ఈ నిరుద్యోగ భృతి ఎంతగానో ఉపయోగపడుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించి ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలలో భాగంగా నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

# పాల కేంద్రాలను తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25,( ప్రజా జ్యోతి) :** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని పలు పాలకేంద్రాలను శానిటేషన్ సెక్రెటరీ లతో కలసి మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాలు పితికే సమయములో గేదెలు మరియుఆవుల పొదుగు పరిశుభ్రముగా కడిగిన తర్వాతే పాలు పిండాలని , నాణ్యత ప్రమాణాలు పాటించాలని పాలు సేకరించే వారు ప్రతి ఒక్క పాడి రైతులకు తెలియజేయాలని సూచించారు. పాలలో హానికరమైన యూరియా వంటి కెమికల్స్ లేదా ఇతర కల్తీ పదార్థాలు వాడకూడదని తెలియజేశారు.నిబంధనలు ఉల్లంఘించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విషయమై నిన్న ఫుడ్ సేఫ్టీ అధికారులతో మాట్లాడటం జరిగినదన్నారు. రెండు లేదా మూడు రోజులలో శాంపిల్స్ తీసుకుంటామని, శానిటేషన్ సెక్రటరీలు తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలని కమీషనర్ నరసింహ రెడ్డి సూచించారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి...

**కార్యదర్శి వడ్డే రామకృష్ణ.**



**రుద్రవరం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మేజర్ పంచాయతీలోని ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించాలని కార్యదర్శి వడ్డే రామకృష్ణ కోరారు. బుధవారం ఆయన ఎస్సీ కాలనీలో పన్నులు వసుళ్ళ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంటి పన్నులు కుళాయి పన్నులు మరియు ట్రేడ్ లైసెన్సు సకాలములో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. పన్నుల వసూళ్ల కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర సమక్షంలో సీఎంను కలిసిన యాదాల సాయి



**లికనిగిరి ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** పామూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్ తన అనుచరులతో టిడిపి ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లె గ్రామంలో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనుల శంకుస్థాపన కోసం మార్కాపురం కు విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసేందుకు యాదాల సాయి తను అనుచరులతో కలిసి మార్కాపురం సభాస్థలి వద్దకు ఉగ్రతతో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే య దాల సాయి గురించి పలు విషయాలు వివరించారు సాయి తండ్రి మాజీ ఎంపీపీ వైవి శేషారావు తల్లి అనురాధ మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పనిచేశారని ప్రస్తుతం యాద ల సాయి ఉపసర్పంచ్ గా ఉన్నారని పరిచయం చేశారు. ఎన్నికల్లోఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి యాదా ల సాయి కృతజ్ఞతలు తెలిపారు టిడిపి పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సాయితోపాటు పలువురు వైసీపీని వీడారని ఉగ్ర తెలిపారు అందుకు స్పందించిన సీఎం పామూరులో టిడిపి బలోపేతానికి ఉగ్రత కలిసి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా సాధించేలా కృషి చేయాలని సూచించినట్లు సాయి తెలిపారు చంద్రబాబు ను కలిసిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ చల్లా సుబ్బారావు పంచాయతీ వార్డు మెంబర్లు పోకూరి బాల షేక్ జిలాని భాష షేక్ నాయబ్ రసూల్ రమణయ్య రాగిపాటి సుధాకర్లు ఉన్నారు

# డాక్టర్ బిర్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్థలము కేటాయించాలని మండల అధికారులను డిమాండ్ చేసిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్



**నందవరం ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రం నందవరం లో బిజెపి కార్యలయంలో పత్రికా సమావేశంలో గురురాజ్ దేశాయ్ మాట్లాడుతు ఎన్నోఏళ్లుగా అంబెడ్కర్ అభిమానులు ప్రజలు వేచిచూస్తున్నటువంటి అంబెడ్కర్ గారి విగ్రహావిష్కరణకు ఇంతవరకు స్థలము కేటాయించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమయినటువంటి మన భారత దేశం యొక్క రాజ్యాంగాన్ని రచించినటువంటి మహనీయులకు మనమిచ్చే గౌరవం ఇదేనా ? అని ప్రశ్నించారు.మన మండల కేంద్రమయినటువంటి నందవరం గ్రామంలో ఈ మహనీయుని కోసం కనీసం రెండు సెంట్ల స్థలం కూడా కేటాయించకపోవడం మనమంతా సిగ్గుపడాల్సిన విషయం, ఇదే నందవరం మండలంలోని గ్రామాలలో కూడ బ్రహ్మాండంగా అంబెడ్కర్ గారి విగ్రహాలు ఆవిష్కరించడం జరిగింది. అలాంటిది మన గ్రామంలో ఇంతవరకు అంబెడ్కర్ విగ్రహానికి స్థలము కేటాయించకపోవటం విచారకరం.ఈ రొజు మన భారతీయులందరు స్వేచగా జీవిస్తున్నాము అంటే ఆలాగే బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేస్తూ అన్నికులాలవారికి అన్నిమతాలవారికి సమానంగా రాజ్యంగాన్ని తయారు చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి ర్ అంబెడ్కర్ గారని కొనియాడారు.ఈ విషయంలో ఎవరైన రాజకీయం చెయ్యాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు తొందరలోనే అంబెడ్కర్ గారి విగ్రహానికి స్థలము కేటాయించాలని అధికారులను డిమండ్ చేశారు. అలాగే భారతీయ జనతా పార్టి కూడా ఈ విషయంలొ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి ఎస్సీ మోర్చా మండల మాజీ అద్యక్షుడు కె శివ, డానియల్, బి ప్రభాకర్,చాకలి హనుమన్న, బిజెపి మైనారిటి నాయకులు అబ్దుల్, సుభాన్, షబ్బీర్, మినల్ల, గారకాయల జయరాజు, విక్టర్, స్కూలు చైర్మన్ పి శివ మరియు సొషల్ మీడియ కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

# అలహారిలో గడ్డివాము దగ్ధం.



**నందవరం ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని హాలహర్వి గ్రామం లో శాంతిరాజు గడ్డివాము ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్ప అంటించారని దాదాపు 70.000 విలువగల గడ్డివాము వృధా కావడం జరిగిందిని రైతు తెలిపారు. ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని అన్నారు. ఫైర్ ఇంజన్ సమాచారం యోగా మండల ఆర్పి వేశారు గడ్డివాము దగ్ధం కావడంతో గ్రామ ప్రజలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఆటోలోఅక్రమంగా తరలిస్తున్న దోమతెర కర్రలు స్వాధీనం.



**రుద్రవరం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని యాదవాడ సమీపంలో అక్రమంగా దోమతెర కర్రలు తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు రేంజి ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యాదవాడ సమీపంలో అక్రమంగా వెదురు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఫారెస్ట్ అధికారులు దాడి చేశారన్నారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ కు చెందినబైరి సిద్దయ్య అనే వ్యక్తి ఆటోలో 500 దోమతెర కర్రలు తీసుకొని వెళ్తుండగా అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతనిపై ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఆటోనురుద్రవరం డిపో కి తరలించడం జరిగిందన్నారు. అటవీ నేరాలకి పాల్పడిన వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. దాడుల్లో ఆలమూరు సెక్షన్ ఆఫీసర్. మక్తర్ బాష బీట్ ఆఫీసర్,జేమ్స్ పౌల్ ,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ కు స్థలం 50 సెంట్లు గుర్తించవలసిందిగా ఆదేశాలు



**కలెక్టర్ నిశాంత్ కుమార్**

**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలో పెద్దపల్లి దగ్గర అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎండి షఫీ నాయక్. కూరగాయల సంత జరుపుకోవడానికి స్థలం కావాలని కలెక్టర్ ని అడగ కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే ఎమ్మార్వో కి గవర్నమెంట్ స్థలంలో 50 సెంట్లు గుర్తించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉమ్మడి అనంతపురం మరియు కర్నూలు జిల్లాల మండల విద్యాశాఖ అధికారుల శిక్షణ కార్యక్రమం




**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :**అనంతపురం, సత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల మండల విద్యాశాఖ అధికారులకు మరియు ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల డైట్ అధ్యాపకులకు రెండు రోజులుగా జరుగుతున్నటువంటి కెపాసిటీ బిల్డింగ్ మరియు గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం అందరూ మండల విద్యాశాఖ అధికారులకు సమగ్ర అవగాహన కల్పించటంతో ముగిసింది. స్థానిక కొర్రపాడు లోని రీజినల్ ట్రైనింగ్ సెంటర్ నందు అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎంఈఓ లకు మరియు బుక్కపట్నం డైట్ అధ్యాపకులకు అలాగే స్థానిక బుక్కరాయసముద్రం విజయభారతి బిఈడి కళాశాలలో కర్నూల్ మరియు నంద్యాల ఎంఈఓ లకు, కర్నూలు జిల్లా డైట్ అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపురం పెనుగొండ ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు ,జాన్ రెడ్డప్ప, కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ సమగ్ర శిక్ష ఏఎమ్ఓ వేణుగోపాల్ సీఎంఓ చంద్రశేఖర్ , అలెస్కో రామచంద్ర,అసిస్టెంట్ ఏఎమ్ఓ లు నారాయణస్వామి, ఫణి రాజు, హెడ్మాస్టర్ రామాంజనేయులు, రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్కా సాయిబాబు నాయుడు

– విజయవాడ గంగ్రేటి రామినాయుడు కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మక్కా



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :** విజయవాడ పట్టణంలో తూర్పు కాపు జాతి ముద్దుబిడ్డ గంగ్రేటి రామినాయుడు కుమారుడు చిరంజీవి అఖిల్ వివాహ కార్యక్రమంలో ఆయన ఆహ్వానం మేరకు రాష్ట్ర తూర్పు కాపు అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు సతీసమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామినాయుడు కుటుంబ సభ్యులు ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను సాయిబాబు ఆశీర్వదించారు. ఈయనతో పాటు కాపు నాయకులు పి అక్కల నాయుడు , పి రాము నాయుడు , పి పరుసు రాము , సానం శెట్టి , అనిల్ వద్దిపల్లి ,లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 న పొందూరు లో ఉచిత మెగా వైద్య శిభిరం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో, జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కేన్సర్ పరీక్షలు, మెగా వైద్య శిబిరం నందు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరంలో కేన్సర్, ఊపిరితిత్తులు, గుండె, ఎముకలు, జెనరల్,కంటి వైద్య నిపుణులు పాల్గొని సేవలందించడం జరుగుతుందన్నారు.రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డులను తీసుకుని రావాలని ,అవసరమైన వారికి ఎన్.టి.ఆర్ వైద్య సేవ,ఆయుష్మాన్ భారత్ పథకాల కింద శస్త్రచికిత్సలను అందించనున్నట్టు లావణ్య పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు 9121038589 ను స్పందించాలన్నారు.

# జింకలతో రైతులు బెంబేలు

పంటలను కాపాడాలని రైతుల వేడుకోలు



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** జింకలు ముచ్చట గొలుపుతాయి..., చెంగు చెంగున అవి ఎగురుతుంటే పిల్లలకైనా పెద్దలకైనా ఆనందమే! కానీ అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని రైతులకు మాత్రం జింకలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒక్కసారిగా జింకలు పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఒకేసారి 10 నుండి 20 జింకల ఒక మంద పొలాల మీదికి వచ్చిందంటే పంట ధ్వంసమైపోయినట్టే. ఒకప్పుడు పదుల సంఖ్యలో ఉన్న కృష్ణ జింకలు ఇప్పుడు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. గ్రామ శివార్లలో గొర్రెల మందలను తలపించేలా తిరుగుతున్నాయి. పంటలను మొక్క దశలోనే తినేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట వేసినప్పటి నుంచి కోత కోసే వరకు పొలాల వద్ద రేయింబవళ్లు కాపలా ఉండాల్సి వస్తోందని వాపోయారు. సాగు చేసుకున్న పంట పొలాలు జింకలకు ఆహారంగా మారాయని పేర్కొన్నారు.

# మూడో రోజు ముగిసిన అంగనవాడి టీచర్స్ నిరాహార దీక్ష



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రాజెక్టు సీడీపీ ఆఫీస్ నందు అంగన్వాడి టీచర్స్ మూడవరోజు రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో ప్రాజెక్టు పరంగా ముగిశాయి. ఈ నెల 26, 27వ తేదీ కలెక్టర్ ఆఫీస్ నందు రిలే నిరాహార దీక్షలు జరుగును. చల మార్చి రెండో తేదీ విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు ఆళ్లగడ్డ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు,అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల, జిల్లా ప్రధాన అధ్యక్షులు షేబా,ఆళ్లగడ్డ ప్రాజెక్టు అధ్యక్షులు రాజ్యలక్ష్మి హాజరై అంగన్వాడికార్మికులకు కార్మికులకు సందేశం ఇచ్చారు. ప్రభుత్వ విధానాలు చాలా దుర్మార్గంగా ఉన్నాయని మేనిఫెస్టోలో తప్పక జీతాలు పెంచుతామని అంగన్వాడీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పి రెండు సంవత్సరాల కాలమైన ఇంతవరకు ఏమీ చేయలేదు. మాట తప్పినందుకు కారణంగానే మాట చెప్పి ఈరోజు ఉద్యమాలు స్టార్ట్ చేయవలసి వచ్చింది. నంద్యాల కలెక్టర్ ఆఫీసు రిలే నిరాహార దీక్షలు విజయవంతము చేయాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసి తమ డిమాండ్స్ ను దక్కించుకోవాలని అందరూ ముక్తకంఠంతో తెలియపరుస్తూ డిమాండ్ చేశారు.

1) మనవాడే కనీస వేతనం 26000 ఇవ్వాలి

2) పెండింగ్ లో ఉన్న 18 10 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్ లగా మార్చాలి

3) గ్రాజిటివ్ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ను ఇవ్వాలి

4) అంగన్వాడిలకు సంక్షేమ పథకాలు అర్బన్ రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలి మరియు హెల్పర్లకు ప్రమోషన్లు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలి

5) పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

6) మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే రిలీజ్ చేయాలి

7) లబ్ధిదారులందుకు బియ్యము ఆయలు కందిపప్పు క్వాంటిటీపెంచాలి

8) మిస్ చార్జీలు పెంచాలి ఉత్తంకే గ్యాస్ సరఫరా చేయాలి

9) ప్రీస్కూల్లో బలోపేతం చేయాలి ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి ఐదు సంవత్సరాలలో పిల్లలందరూ అంగన్వాడి సెంటర్లో ఉండాలని జీవో చేయాలి ప్రీస్కూలు పిల్లలకు సాయంత్రము స్నాక్స్ ఇవ్వాలి తదితరు డిమాండ్స్ ని అందరూ నాయకులు వక్తలు మాట్లాడుతూ తెలియజేస్తూ కార్మికులకు అందరికీ జిల్లా కలెక్టర్ ఆఫీస్ రిలే నిరక్ష విజయవంతం చేయాలని కోరారు మరియు చలో విజయవాడ మార్చి రెండవ తేదీ ఆరి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని నాయకులందరూ కోరారు.

# పేదలకు విద్య అందాలంటే ఊరి బడి ఉండాల్సిందే !

–ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం.

–యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడి ఉండాల్సిందేనని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కడప నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి అధ్యక్షతన జరిగిన "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం–ఊరి బడిని కాపాడుకుందాం"అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా ప్రమాదపుటంచుల్లోకి నెట్టి వేయబడ్డాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు తీరా గద్దినెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో వైసీపీ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పు పట్టిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, తాము అధికారంలోకి రాగానే జీవో 117 ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో 117 స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. వివిధ యాప్ల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేయడంలో పాలకవర్గాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థల ఆదేశాల మేరకే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తూ మరోవైపు ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోకి తరలి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తున్నారన్నారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయులను కుదించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే సాక్షాత్తు విద్యాశాఖ కమిషనర్ రాష్ట్రంలోని ఉన్న 43 వేల పాఠశాలల నుండి 11 వేల పాఠశాలను కుదిస్తామని ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,70,000 ఉపాధ్యాయ పోస్టులను 1,10,000 పోస్టులకు కుదించేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ముస్తాబు చేసిందని, కానీ బోధనేతర కార్యక్రమాల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ విద్యా రంగంపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని, 2020 నాటికి ప్రభుత్వ పాఠశాలలో 46 లక్షల మంది విద్యార్థులు కొనసాగుతుండగా 2025 నాటికి 31.50 లక్షల మందికి మంది మాత్రమే ఉన్నారని, ప్రస్తుతానికి ఆ సంఖ్య 29.30 లక్షల మందికి పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగకుండా కుట్రలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య తగ్గిపోవటానికి ఉపాధ్యాయులే కారకులని చిత్రీకరించేందుకు పాలకుల ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోకపోతే, పేదలకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం–ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మాసం నుండే ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నాలుగు దశలుగా నిర్వహించాలని, నిర్ణయించామని ఆ మేరకు మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించామని, రెండవ దశలో మండల స్థాయి సమావేశాలు, మూడవ దశలో ఇంటింటి ప్రచారం చేపట్టనున్నామని, నాలుగవ దశలో ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాన్ని యుటిఎఫ్ భుజానికెత్తుకొని ముందుకు వెళ్తున్నా పాలకుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేదన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాఠశాలల్లో ఉదయం ఒక గంటపాటు, సాయంత్రం ఒక గంటపాటు అదనంగా పనిచేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బి.రాజశేఖర్ రాహుల్, యుటిఎఫ్ జిల్లా జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు. జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్, ఎ.డి.దేవ దత్తం, డి.సుబ్బారావు, జె.వి.సుబ్బారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలి

విద్యార్థి దశ ఎంతో విలువైనది, సమయాన్ని వృథా చేయొద్దు

పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో హెచ్ఎం వెంకట శ్రీనివాసరావు



**ఎటపాక, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** నేటి పోటీ ప్రపంచంలో క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఎటపాక మండలం గౌరీదేవిపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల వెంకట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో తొమ్మిదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ సమయంలో సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. బాల్య దశ నుంచే సద్గుణాలను అలవరచుకోవాలని, ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. గురువులకు ఘన సత్కారం..అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.జూనియర్ విద్యార్థులకు పదో తరగతి విద్యార్థులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరాజ్య లక్ష్మీ, బాబు లక్ష్మీ, శ్రీనివాసు దొర, సత్యనారాయణ,ప్రవీణ్,అర్జున్,అనితమరియువిద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత గౌరవప్రదంగా వీర జవాన్ సాకే నరేష్ అంత్యక్రియలు

**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** భారత సైన్యంలో 21 గ్రెనేడియర్స్ యూనిట్‌లో విధులు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో వీరమరణం పొందిన నెం.2706636ఔ హవిల్దార్ (జూఖ ూఱణ) నరేష్ సాకే, గార్లదిన్నె గ్రామం, అనంతపురం జిల్లా నివాసి అయిన వీర సైనికుని చివరి అంత్యక్రియలు బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆయన స్వగ్రామంలో అత్యంత గౌరవప్రదంగా మరియు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. వీర సైనికుని పార్థివ దేహం ఈరోజు ఉదయం 7.00 గంటలకు స్వగ్రామానికి చేరుకున్న అనంతరం, భారత సైన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ వందనం (ఎశీఅశీబతీ శీట +ఋుతీఎ) సమర్పించబడింది. అనంతరం డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్ శాఖ మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, అనంతపురం తరఫున పుష్పగుచ్ఛం (ఔతీఎష్ట్ర ూఖుఎఱఅస్త్ర) సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ దుఃఖకరమైన మరియు గౌరవప్రదమైన కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ రహ్మత్ అలీ, టాసా (నూ ూూబూూ) తో పాటు ఇతర సీనియర్ సైనిక అధికారులు హాజరయ్యారు. అదేవిధంగా ఏఎస్పీ అనంతపురం, డీఎస్పీ అనంతపురం, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, అనంతపురం, ఆర్డీఓ



అనంతపురం, సీఐ అనంతపురం, ఎస్‌హెచ్‌ఓ గార్లదిన్నె తదితర జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మాజీ సైనికులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వీర సైనికునికి చివరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన మరియు సైనిక్ వెల్ఫేర్ శాఖ తరఫున జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి ఎండి.రజాక్ ఖాన్ వీరమరణం పొందిన సైనికుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం మృత సైనికుని కుటుంబానికి అందించవలసిన ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలు మరియు ఇతర లబ్ధులు అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుని త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఆయన సేవలు దేశానికి ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయండి!

జిల్లా కలెక్టర్ ను కోరిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కోరారు. గతంలో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్లో కేంద్రీయ విద్యాలయం ఉండేదని, అయితే కాలక్రమేణా ఆ విద్యాలయాన్ని రద్దు చేశారన్నారు. దీని ఫలితంగా ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పరిశ్రమల ఉద్యోగుల పిల్లలు విద్యా కేంద్ర విద్యాలయ సౌకర్యం పొందలేకపోతున్నారని చెప్పారు. ఎర్రగుంట్ల, చిలంకూరు ప్రాంతాల్లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, జమ్మలమడుగు ప్రాంతంలోని జువారి సిమెంట్స్ , భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కంపెనీల్లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరితో పాటు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లలో పనిచేసే రైల్వే ఉద్యోగుల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయం లేకపోవడం వల్ల విద్యాభ్యాసంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కావున ఈ విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పించుటకై ప్రొద్దుటూరు కేంద్రీయ విద్యాలయం స్థాపించుటకు అవసరమైన చర్యలు తీసవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు రమణ, హిందీ భాషా సేవకులు షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## మఠాధిపతులు శ్రీశ్రీవీరధర్మజ వేంకటాద్రి స్వాములకి రేపే పట్టాభిషేక మహోత్సవం

మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి పిలుపు



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25 :** బ్రహ్మంగారిమఠం లో 24,25, 26 తేదీలలో మఠం ప్రాంగణంలో జరుగు నూత న మఠాధిపతి పట్టాభిషేకానికి అందరూ ఆహ్వానితులేనని మఠాధిపతి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. రేపు అనగా గురువారం 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1.30 గం.మధ్యలో స్వర్ణ కిరీట ధారణతో మఠాధిపతి సింహాసనం అధిష్టించే ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్ణయించిన ముగ్గురు ఆధ్యాత్మికవేత్తలతో కిరీట ధారణ ఉంటుందని ఆయన తెలియజేశారు.గణపతి మండపం ముందు ఏర్పాటు చేయనున్న వేదికపై సింహాసన సమయంలో తదుపరి పల్లకిలో మహాద్వారం దగ్గరకు విచ్చేసి భక్తులకు శిష్యులకు జనులకు మఠాధిపతి దర్శనం ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ సమయంలో మఠాధిపతితో కరచాలనం కానీ ఫోటోలు కానీ మఠాధిపతి ప్రతి నమస్కారం కానీ ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమం పూర్తి ఆధ్యాత్మిక పద్ధతిలో అనగా వైదిక ఆగమ శాస్త్ర పద్ధతిలో జరుగుతుందన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ నెంబర్ నమోదు చేసుకోండి

– ఏవో అమర్నాథ్ రెడ్డి

ఈ నెల 28వ తేది వరకు ఆఖరి గడువు



**దువ్వూరు, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాల రైతులకుగా ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రీ ఏపిఎఫ్ఆర్ నెంబర్ ని నమోదు చేసుకోవాలని బుధవారం దువ్వూరు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రాబోయే రోజుల్లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు వర్తించాలంటే తప్పకుండా, ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రేషన్ నంబరు నమోదయి ఉండాలి అట్టికాని భవిష్యత్తులో పథకాలు,ఏమి వర్తించవు కావున పెండింగ్ ఉన్న రైతులు ఆయా రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గరికి వెళ్లి నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ నమోదు ప్రక్రియకు ఫిబ్రవరి 28వ తారీకు ఆఖరి తారీకు రైతులందరూ గమనించి,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## జాతీయ సేవా పథకంలో ఉచిత వైద్య సేవలు.




**ముత్తుకూరు, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** మత్స్య కళాశాల ఆధ్వర్యంలో బుధవారం బ్రహ్మదేవి గ్రామంలో జాతీయ సేవా పథకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఆరోగ్య సిబ్బంది ద్వారా గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందినాయి. 110 మందికి వైద్య ఆరోగ్య పరిక్షలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్డీన్ డాక్టర్ కే దన్ పాల్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా బి ఎఫ్ ఎస్ సి చివరి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహిస్తూ వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు నీరజ, ప్రోగ్రాం ఆఫీసర్ త్రివేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు దీప్తి, సందీప్, స్థానిక అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల మోటార్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ ఇవ్వాలి

రాత్రిపూట రైతులు ఇబ్బందులు గురవుతారు

మండల వైస్సార్సీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని తెలుపగా విద్యుత్ అధికారులు మాత్రం పగటిపూట ఏడు గంటలు రాత్రిపూట రెండు గంటలు విద్యుత్ సరఫరా చేయడం చాలా అన్యాయమని ఒకే విడతగా పగలే 9 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేయాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం నుంచి రైతులకు ఉదయం ఏడు గంటలు రాత్రిపూట రెండు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, మార్చి ఏప్రిల్ నెలలో రైతులకు పంట పొలాలకు నీరు కట్టుకునేందుకు చాలా అవసరమని, రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లాలంటే రైతులు విషపురుగులు ఉంటాయని భయపడుతున్నారని ఆయన అన్నారు. మార్చి నెల రాకముందే విద్యుత్ కరెంటు కోతలు విధిస్తుంటే మార్చి ఏప్రిల్ నెలలో ఎలా ఉంటుందో అని ఆయన అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పగటిపూట మాత్రమే 9 గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వాలని శంకర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ కోత పై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని శంకర్ రెడ్డి తెలిపారు.విద్యుత్ అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే రాబోయే రోజుల్లో రైతులతో కలిసి ఉద్యమ బాట పడుతామని తెలియజేశారు.

## ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం




**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలం గోరిగనూరు గ్రామంలో ఇవాళ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ఉచిత పశువైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 62 పశువైద్య కేసులకు చికిత్స అందించబడింది. గైనకాలజీ, మెడిసిన్, సర్జరీ సంబంధిత వ్యాధులతో పాటు డీ–వార్మింగ్ మరియు డీ–టిక్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడినవి. గ్రామీణ రైతుల పశువులకు అవసరమైన లివర్ టానిక్స్ మరియు కాల్షియం సప్లిమెంట్స్ ఉచితంగా పంపిణీ చేయబడినవి. రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఆరోగ్యంపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో విర్బాక్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొని సాంకేతిక సహకారం అందించారు. ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. ఇందిర అసిస్టెంట్ డైరెక్టర్ డా. శ్రీధర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ డా. సుధాకర్, ఫ్యాకల్టీ సభ్యులు డా. సాయికృష్ణ, డా. గ్రీష్మ, పీజీ విద్యార్థులు డా. మణీషా, డా. అభినేత్రి, డా. దిలీప్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఎన్ఎస్ఎస్ యూనిట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

## యామవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని యూనిక్ ఐడి(విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందాలి!

యూరియా వాడకంనకు సంబంధించి రైతులతో కలసి గోడ పత్రాలను ఆవిష్కరించిన మండల వ్యవసాయ అధికారి క్రిష్ణారెడ్డి.



**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా వాడకం పైన అవగాహన కల్పించారు.అధిక మోతాదులో యూరియా వాడితే పంటల పైన కలిగే దుష్ప్రభావం గురించి రైతులకు వివరించారు. అవసరం మేరకే సిపారస్ చేసిన పరిమాణం మేరకే యూరియా పరిమాణాన్ని వాడుకోవాలి అన్నారు. తదుపరి రైతుల సమక్షంలో యూరియా వాడకం కు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించినట్లు తెలిపారు.అలాగే రైతులు ఎపి.ఎఫ్.ఆర్ .పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. పియం కిసాన్ పథకం వర్తించే ప్రతి రైతు ఎపి యఫ్ ఆర్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకొని యూనిక్ ఐడి పొందాలి అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ గుర్తింపు ఎలా ఉపయోగపడుతుందో అలాగే భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఐడి ని పొందాలి అన్నారు.రైతులు శనగ ,కందులు ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవడానికి సమీప రైతు సేవా కేంద్రాల్లో సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు.కందులు 8000/–శనగలు 5875/–చొప్పున ప్రభుత్వం మద్దతు ధర కల్పించింది అని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని రైతు సోదరులకు సూచించారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన గోరు చిక్కుడు పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు తెలిపారు. పంటకు అనవసరంగా యూరియా వాడరాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సి.సుధాకర్,సందీప్ గ్రామ రైతులు మురళి ధర రెడ్డి,టి.గంగాధర, తదితర రైతులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డల మరణాలపై లోతైన దర్యాప్తు చేయాలి

– ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ




**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి జనవరి 25 :** బ్రహ్మంగారిమఠం మండలంలోని ముడమాల గ్రామానికి చెందిన సతీష్, గుండాపురం గ్రామానికి చెందిన ఓబులేసు గత 20 రోజుల క్రితం మృతి చెందారు. ఈ మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని లోతైన దర్యాప్తు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిరసన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కక్కయ్య మఠం నుండి మటన్ ఐదు రోడ్ల కోడెల వరకు ర్యాలీగా మాదిగ సోదరులు కదిలి వచ్చారు. ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సతీష్,ఓబులేసు ల మృతి ముమ్మాటికీ హత్యనే అన్నారు. యాదవుల రజకుల అమ్మాయిల ప్రేమ వ్యవహారమే వీరి హత్యకు కారణమని బల్ల గుద్ది చెప్పిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, వారం రోజుల లోపు నెగ్గ తేల్చకపోతే జిల్లాస్థాయి ఉద్యమాలకు పిలుపునివ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాదిగ సోదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి పంపిణీ సాధనకై మండల భూ సదస్సును విజయవంతం చేయండి

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్



**బ్రహ్మంగారి మఠం– ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25 :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు 28వ తేదీ శనివారం ప్రభుత్వ భూమి పంపిణీ సాధనకై మండల భూ సదస్సు కార్యక్రమంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరులతో అన్వేష్ మాట్లాడుతూ 2005 ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి వ్యతిరేకిద్దాం అన్నారు. దళిత వ్యతిరేక పాలకుల కపట సంకేతాలను ప్రతిఘటిద్దామన్నారు. కార్మిక కర్షక శ్రామిక శ్రేణుల ఐక్యత నిర్మించి సామాజిక న్యాయం సాధిద్దాం అన్నారు. కాషాయ కార్పొరేట్ రాజకీయాలను పారదోలుదాం దేశాన్ని కాపాడుకుందాంమని పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను భూమిలేని గ్రామీణ పేదలకు పంపిణీ చేయాలన్నారు. జి రాంజీ పథకాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారి అహంకారాన్ని ఆర్థిక సామాజిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సానా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె మండలం నందీశ్వర ఆలయంలో వైయస్ జగన్ ప్రత్యేక పూజలు



**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**వేంపల్లె మండలం నందీశ్వర ఆలయంలో వైయస్ జగన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు. నంది విగ్రహం వద్ద కొబ్బరి కాయ కొట్టి, పూలమాల సమర్పించిన వైయస్ జగన్. విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వైయస్ జగన్ రావడంతో భారీగా తరలి వచ్చిన భక్తులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు.

## ఇంటర్ పరీక్షలకు 11 మంది గైర్హాజరు

**హోళగుంద, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 11 మంది గైర్హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.మొత్తం 251 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా 240 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.బుధవారం సిట్టింగ్ స్క్వాడ్ లక్ష్మన్న పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి.

ఏ ఎస్ పి. హేమంత్



**చింతూరు ఫిబ్రవరి 25.ప్రజాజ్యోతి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని చింతూరు ఏ ఎస్ పి హేమంత్ పేర్కొన్నారు. చింతూరులో గత మూడు రోజులుగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో పి ఈ టి, ఫిజికల్ డైరెక్టర్ లకు జరిగిన స్పోర్ట్స్ మీట్ ఆఖరి రోజు అయిన బుధవారం ఎ ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడురోజులుగా పిఈ టి పీడీలకు, కబడి ఫుట్ బాల్ బ్యాడ్మింటన్, తాడు లాగటం,వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ఏఎస్పి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏ ఎస్ పి ని శాలువా కప్పి,సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు, ఈ కార్యక్రమంలో 180 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవం లో చింతూరు ఎస్ఐ రమేష్,డిప్యూటీ డైరెక్టర్ రుక్మానంద్,ఏ టి డబ్ల్యూ ఓ రామ తులసి, శంకర్, ఎంఈఓ లక్ష్మీనారాయణ,హెచ్ ఎం వెంకటనారాయణ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## టమోటో ప్రాసెసింగ్ విలువ జోడింపు పై నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల వారి ఆధ్వర్యంలో "టొమోట ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి" అనే ఐ.సి.ఏఆర్ షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ లో భాగంగా పరిశ్రమ సందర్శన కార్యక్రమం బుధవారం ఫిబ్రవరి 25న జరిగింది. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమంలో భాగంగా పులివెందుల మరియు వేంపల్లె పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల యువత, రైతులుని చిత్తూరు జిల్లాలో "ఫీల్ ఫ్రెష్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్" పరిశ్రమకు తీసుకొని వెళ్ళి టమోటా ప్రాసెసింగ్ చేసి టమోటా నుండి గుజ్జు, టమోటా ప్యూరీ తయారు చేయు విధానము, నిల్వ ఉంచే పద్ధతులు, ఎస్ఎప్టిక్ ప్యాకేజింగ్ గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ టమోటో ప్రాసెసింగ్ విధానాన్ని తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని, తద్వారా టమాటో ల వృధా అరికట్టవచ్చని కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా టమోటా ప్రాసెసింగ్ విధానాన్ని విచ్చేసిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు ప్రత్యక్ష పరిశీలన చేశారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమం ద్వారా టమోటా ప్రాసెసింగ్ గురించి పూర్తిగా తెలిసిందని విచ్చేసిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు పేర్కొన్నారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ఇంజినీర్ నజ్మా,అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడి డాక్టర్ రాజశేఖర్, పులివెందుల మరియు వేంపల్లె పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు పాల్గొన్నారు.

## అమరావతి రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ప్రత్తిపాడు మండలం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

--నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్ ఎం సూర్యప్రభ



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** : అమరావతి రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ప్రత్తిపాడు మండల కమిటీ ఎన్నిక రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శివరామ్, కాకినాడ జిల్లా జాయింట్ సెక్రటరీ అవసరాల కిషోర్ సమక్షంలో బుధవారం మండల వనరుల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.కమిటీ చైర్మన్ గా డిప్యూటీ తహసీల్దార్ కె పుణ్యవతి,కో చైర్మన్ గా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎ గోపాలకృష్ణ,కన్వీనర్ గా విఆర్వో ఈపి రాజేష్,సెక్రెటరీ జనరల్ గా విలేజ్ సర్వేయర్ డి నఖిల్,ట్రెజరర్ గా వీఆర్వో పద్మిని,వైస్ చైర్మన్ -1 గా డి .సాయివర్మ (సీనియర్ అసిస్టెంట్), వైస్ ఛైర్మన్ -2 గా వి శివ (వీఆర్వో),వైస్ చైర్మన్ -3 గా ఎం గంగరాజు (విఆర్ఎ ),వైస్ ఛైర్మన్-4 గా ఎం వీర దుర్గ (విఎస్),జాయింట్ సెక్రటరీ-1 గా వి గుర్రాజు (విఆర్వో), జాయింట్ సెక్రటరీ -2 గా కె రామకృష్ణ(విఆర్ఎ),జాయింట్ సెక్రటరీ -3 గా +. లోవరాజు(విఎస్ ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి తహశీల్దార్ ఎం సూర్యప్రభతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# తహశీల్దార్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కెవిపిఎస్ డిమాండ్

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపించాలి .

ఫిర్యాదు చేసిన బాధితులకు మరియు వారి కుటుంబాలకు తహశీల్దార్ నుండి ఎలాంటి వేధింపులు లేకుండా రక్షణ కల్పించాలి.



**పోలవరం ప్రతినిధి.. (ప్రజాజ్యోతి) :** బుట్టాయిగూడెం మండల తహశీల్దార్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ( కెవిపిఎస్ ) డిమాండ్ చేసింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దళిత, గిరిజన వర్గాల పట్ల వివక్ష చూపడం లేదా వారిని వేధింపులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని సంఘం నాయకులు మండిపడ్డారు.

**అధికార దుర్వినియోగం:** తహశీల్దార్ తన అధికార పరిధిని ఉపయోగించి బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్నారని కెవిపిఎస్ ఆరోపించింది.

**వివక్షపూరిత ధోరణి:** కార్యాలయానికి వచ్చే దళితులతో తహశీల్దార్ అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నేతలు పేర్కొన్నారు.

**తక్షణ చర్యలు:** ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సదరు అధికారిని విధులను నుండి తొలగించాలని, చట్టపరమైన విచారణ జరిపి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**ఆందోళన హెచ్చరిక:** ఈ సందర్భంగా కెవిపిఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ప్రభు త్వ యంత్రాంగం పేదలకు అండగా ఉండాల్సింది పోయి, వారిని అవమానించడం దారుణం. బాధిత వర్గాలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు బాధిత కుటుంబ సభ్యులు మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధ్వానంగా పాతకోట గ్రామ రహదారి లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం తప్ప ఉపయోగం లేదు





నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్న పూర్తిస్థాయి రహదారికి మోక్షం లేదు.

**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు పూర్తిస్థాయి రహదారి సౌకర్యము లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నానా కష్టాలు పడి వివిధ పనుల నిమిత్తం కిలోమీటర్ల దూరం నుంచి కాలినడకన ఆయా కేంద్రాలకు చేరుకుంటూ వస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేస్తూ వస్తున్న గిరిజనులకు ఎంత మాత్రం ఉపయోగ లేకుండా పోతుందనే చెప్పక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం అనంతగిరి పంచాయతీ కేంద్రం నుండి పాతకోట గ్రామం వరకు పక్కా రహదారి నిర్మాణం చేపట్టేందుకుగాను లక్షలాది రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసి ఉండగా గత వైయస్సార్ ప్రభుత్వంలో రహదారి పనులు ప్రారంభించారు కానీ నేటికీ రహదారి పూర్తికాలేదు అనంతగిరి గ్రామం నుండి మొదలుకొని పాతకోట గ్రామం వరకు రహదారి గోతులు మయంగా ఉంది ఎక్కడ చూసినా బండరాళ్లు రహదారికి మధ్యలో ఉన్నాయి కనీసం రెండు చక్రాల బళ్ళు నడపడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంది అంటే ఎంత సిద్ధ శుద్ధితో పనులు జరుగుతున్నాయోఅర్థంచేసుకోవచ్చు. పాతకోట గ్రామస్తులు రహదారి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసి. చేసి అలసిపోయి చివరకు ర్యాలీలు ధర్నాలు కూడా చేశారు. కానీ ఉపయోగం లేదు రహదారి పనులు బాధ్యత ఎవరు తీసుకున్నారు.దీనికి సంబంధించిన ఇంజనీర్ అధికారులు ఎవరు.ఎక్కడ ఉన్నారు. నిధులు ఉన్నాయా లేవా నిధులు ఉంటే పనులు ఎందుకు పూర్తి చేయలేదు ఇలా అనేక అనుమానాలు ప్రజల్లో రేకెత్తున్నాయి నేటికీ రహదారి పూర్తి కాకపోవడం పై పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయి.ఈ రహదారి నిర్మాణానికి వచ్చిన డబ్బులు వృధా చేశారని కొందరు స్వాహా చేసి ఉంటారని కొందరు ఇలా అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాలింగివలసగ్రామానికి దగ్గరలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి వృధాగా విడిచిపెట్టి ఉన్నారు. బ్రిడ్జి పూర్తి కాలేదు. రహదారి పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వంఏర్పడ్డాక మరలా కొంత నిధులు మంజూరైనట్లు సమాచారం. ముఖ్యంగా రహదారి పనుల పర్యవేక్షణ బాధ్యత స్థానిక మండల ఇంజనీరింగ్ శాఖ అధికారులదే. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల రహదారి పనులు పూర్తి కావడంలేదని అనంతగిరి మండల బి.జె.పి నాయకుడు చిట్టంసింహాద్రి ఆరోపణ. అనంతగిరి మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి ఎక్కడ ఉంటున్నారు. ఏం చేస్తున్నారు అనేది ప్రశ్నార్థకంగా మారిందని ఇటువంటి అధికారులు మండలంలో ఉంటే అభివృద్ధి పనులు ఏం జరుగుతాయని సింహాద్రి ప్రశ్నిస్తున్నారు. ఐదు సంవత్సరాలుపూర్తయి.ఆరవ సంవత్సర పూర్తవుతుందని మా గ్రామానికి రహదారి మోక్షంలేదని. ఆవేదన వ్యక్తం చేశారు, రహదారి మొత్తం చాలా అధ్వానంగా ఉందని నిధులు విషయంలో అనుమానాలు ఉన్నాయని పూర్తి వాస్తవాలు తెలియాలంటే అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ దొన్నదొర స్పందించాలని కోరారు.

## అభివృద్ధి పనులకు ప్రజల మన్ననలే శ్రీరామరక్ష

: సర్పంచి సువర్ణరాజు

స్మశాన వాటికల అభివృద్ధి పనులకు చర్యలు

అభివృద్ధి పథంలో పోడూరు గ్రామం

దశాబ్దాల నాటి దీర్ఘ సమస్యలు పరిష్కారానికి చర్యలు

పోడూరు గ్రామస్తుల అండదండలతో పదవి బాధ్యతలు.. ప్రజల కొరకే సేవలు

గ్రామంలో చిత్తశుద్ధితో చేసే అభివృద్ధి పనులకు ప్రజల అందించే మన్ననలు ప్రశంసలే శ్రీరామరక్ష



**పోడూరు, ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి– 25 :** పోడూరు గ్రామాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చేసే అభివృద్ధి పనులకు గ్రామస్తుల మన్ననలే నాకు శ్రీరామరక్ష అని పోడూరు గ్రామ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు అన్నారు. పోడూరు స్మశాన వాటికలో బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన 4 సంఘాల వారికి చెందిన స్మశాన షెడ్డులో బీడు బెడ్డు ఏర్పాటులో పరిసరాలను శుభ్రం, చదును తదితర పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడూరు గ్రామస్తుల అండదండలతో సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన నా వంతుగా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టడం ఆత్మసంతృప్తిని కలిగించిందని, గ్రామస్తుల ప్రశంసలు, మన్ననలే శ్రీరామరక్ష మండల కేంద్రమైన పోడూరులో స్మశాన వాటికల అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోడూరు మేజర్ గ్రామం కావడంతో దశాబ్దాల నాటి నుండి స్మశానంలో అంత్యక్రియలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమాలోచనతో స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలబోయిన జయ రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, ఆచంట ఏఎం సి డైరెక్టర్ బండి సత్యనారాయణ, టిడిపి యువ నాయకులు ఉదయ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిన కూటమి ప్రభుత్వం

- ఐ.ఆర్ 20 శాతం ,గ్రాట్యుటీ 40 వేలు,హెల్త్ ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలు ప్రకటన

- హర్షం వ్యక్తం చేస్తున్న పిఏసిఎస్ సిబ్బంది



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**రాష్ట్రంలో 2050 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సుమారు 10 వేల మంది సిబ్బంది సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు పొందూరు పీఏసిఎస్ సి.ఈ.ఓ వై పాపినాయుడు మాట్లాడుతూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లావు 49 పీఏసిఎస్ లో సుమారు 250 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. తమ దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , సహకార శాఖా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ తీసుకుని పీఏసిఎస్ ఉద్యోగుల వేతనాలను 20 శాతం పెంచుతూ నిర్ణయం సంతోషకరమన్నారు. వీటితోపాటు గ్రాట్యుటీ రూ. 4 లక్షలు,ప్రతీ ఉద్యోగికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ తో కూడిన మెడికల్ కార్డ్స్ ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 10 రోజులుగా సమ్మె నిర్వహించడం జరిగిందని దీంతో సమ్మె చేపట్టిన కాలంలో జిల్లాలో 1000 కోట్లు క్రాప్ లోన్స్ రెన్యువల్ ఆగాయని తెలిపారు. ఇప్పటి నుండి రైతులకు ఇబ్బంది లేకుండా క్రాప్ లోన్స్ రెన్యువల్ చేసుకోవాల్సింది అని రైతులకు తెలిపారు.

# క్యారెట్ జ్యూస్ చేసే మేలు అమోఘం!

## ఉదయం క్యారెట్ జ్యూస్ తాగితే కలిగే అద్భుత ప్రయోజనాలు



**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** క్యారెట్ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ పానీయం. ఇందులో విటమిన్ – ఏ , బీటా కెరోటిన్, ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ తాజా క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి శక్తి అందుతుంది. ఇది డీటాక్స్ డ్రింక్‌లా పనిచేసి శరీరంలోని హానికర పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఉండే విటమిన్ –ఏ కంటి చూపును పదును పెడుతుంది. అలాగే రాత్రి చూపు సమస్యలను తగ్గిస్తుంది. కంప్యూటర్, మొబైల్ ఎక్కువగా ఉపయోగించే వారికి ఇది ఎంతో ఉపయోగకరం. కంటి అలసట తగ్గి కంటి ఆరోగ్యం బలపడుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. బీటా కెరోటిన్ చర్మాన్ని లోపల నుండి పోషించి సహజ కాంతిని ఇస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గించడంలో సహాయం డుతుంది. చర్మం మృదువుగా మరియు ఆరోగ్యంగా కనిపిస్తుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. క్యారెట్ జ్యూస్‌లో ఉన్న యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తప్రసరణ సరిగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. జీర్ణక్రియ బాగుపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. క్యారెట్‌లో ఉన్న విటమిన్ – సి మరియు యాంటీఆక్సిడెంట్లు శరీర రక్షణ వ్యవస్థను బలపరుస్తాయి. జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. శరీరం ఇన్‌ఫెక్షన్లకు ఎదురు నిలబడగలుగుతుంది. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఉన్న పోషకాలు మెదడు కణాలను రక్షిస్తాయి. గుర్తు పెట్టుకునే శక్తి మరియు ఏకాగ్రత పెరుగుతుంది. అలసట తగ్గి చురుకుదనం పెరుగుతుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది. తక్కువ క్యాలరీలు మరియు అధిక పోషకాలు ఉండటం వల్ల ఇది డైట్‌కు అనుకూలం. ఉదయం తీసుకుంటే ఎక్కువసేపు ఆకలి అనిపించదు. ఆరోగ్యకరమైన బరువు నిర్వహణకు ఇది ఉపయోగకరం. శరీరానికి సహజ శక్తిని అందిస్తుంది. ఉదయం ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ తాగితే రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. సహజమైన ఎనర్జీ డ్రింక్‌లా పనిచేస్తుంది. ఎలా తాగాలి? ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ తాజా క్యారెట్ జ్యూస్ తాగడం ఉత్తమం. అవసరమైతే కొద్దిగా నిమ్మరసం లేదా అల్లం కలిపి తాగవచ్చు. చక్కెర కలపకుండా తాగడం మంచిది. నియమితంగా తీసుకుంటే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చు.

# అత్యంత వైభవంగా శ్రీ రామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట పూజలు

### జగన్నాథపురంలో రెండవ రోజు ఉత్సవ పూజలు

### అధిక సంఖ్యలో భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం సందడి

### బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు

**పోడూరు, ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి– 25 :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండితులచే ఉదయం విఘ్నేశ్వర పూజ, నీరాజనం మంత్రపుష్పం , వేద పారాయనం సాయంత్రం జలాధివాసం, మూల మంత్ర హోమం, రుద్ర హోమం పూర్ణాహుతి, నిరాజనం మంత్రపుష్పములు, శాంతి పఠనం తదితర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పూజాధి కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర గొడుగుపాటి ముత్యాలమ్మ దిద్దే ముత్యాలరావు అని గొంది శ్రీనివాసరావు పూజ్యం జగన్నాధ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఫిబ్రవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం రాత్రి కలెక్టరేట్ ఛాంబర్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో కేంద్ర నిధులతో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో భాగంగా పీఎం శ్రీ కేంద్ర నిధులతో జిల్లాలో ఎంపిక చేసిన వివిధ పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. మార్చి నెల రెండవ వారంలోగా పనులను పూర్తి చేసి, అలాగే ప్రారంభం కాని పనులను రద్దు చేయాలన్నారు. అన్ని రకాల నిర్మాణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై దృష్టి సారించి ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో ఉత్తమ స్థానాన్ని పొందాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చేపడుతున్న స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# చింతలపూడిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు పంపిణీ

### ఉండవల్లి కిరణ్ బాబు బ్రాంచ్ మేనేజర్

**(చింతలపూడి/ ప్రజాజ్యోతి ) :** ఆపద సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని సంస్థ ప్రతినిధులు నిరూపించారు. ఏలూరు జిల్లా ప్రశాంత్ నగర్‌కు చెందిన దివంగత తొండవరపు రత్నం కుటుంబానికి సంస్థ అండగా నిలిచి, క్లెయిమ్ సొమ్మును త్వరితగతిన అందజేసింది. ప్రశాంత్ నగర్ నివాసి అయిన తొండవరపు రత్నం, 2024 డిసెంబర్ 10వ తేదీన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చింతలపూడి బ్రాంచ్ ద్వారా రూ. 20,000/- ప్రీమియంతో కొత్త బీమా పాలసీని తీసుకున్నారు. అయితే, విధివశాత్తూ పాలసీ తీసుకున్న అతి తక్కువ కాలంలోనే, అంటే 2025 డిసెంబర్ 12న ఆయన కన్నుమూశారు.




**త్వరితగతిన క్లెయిమ్ చెల్లింపు :**?కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆసరా కల్పించేందుకు సంస్థ వెంటనే స్పందించింది. బుధవారం చింతలపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మృతుని కుమార్తె మరియు నామినీ అయిన రాజేశ్వరికి రూ. 1,76,210/- విలువైన బీమా క్లెయిమ్ చెక్కును అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాస్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్)చిరంజీవి (ఏ.జి.ఎం)ఉండవల్లి కిరణ్ బాబు (బ్రాంచ్ మేనేజర్)సాంబశివరావు (యూనిట్ మేనేజర్)సుధాకర్ (డెవలప్మెంట్ ఆఫీసర్)

**అధికారుల మాట:**- "ప్రతి కుటుంబానికి బీమా రక్షణ అనేది ఒక కవచం లాంటిది. అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఉండటమే మా ప్రధాన లక్ష్యం. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం పట్ల మేము సంతృప్తి వ్యక్తం చేస్తున్నాము.

# మార్చి 1 వ తేదీ కడపలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలి





### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధనకై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మార్చి 1 వ తేదీ కడపలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలన్న జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి = 25(యస్ .భాస్కర్ రిపోర్టర్ ) :** రాయలసీమ సస్యశ్యామలంగా మారాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎంతో అవసరం. చంద్రబాబు నాయుడు స్వార్థ రాజకీయం కోసం సీమ ప్రజలను , రైతులకు తీరని అన్యాయం చేస్తున్నడని విమర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు. నాడు దివంగత మహానేత వైఎస్సార్ రాయలసీమ కు ఎంతో మేలు చేస్తే. నేడు చంద్రబాబు రాయలసీమ కు తీరని అన్యాయం చేయడం బాధాకరమన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారుకార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి గారు , మాజీ ఎంపీ తలారి రంగయ్య గారు, మాజీ ఎమ్మెల్యేల గంగుల బిజేంద్ర రెడ్డి గారు, జిల్లా జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి గారు,జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర్ రెడ్డి గారు, వైసిపి నాయకులు కార్యకర్తలు....

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

### జడ్జి బి,రూపశ్రీ



**కనిగిరి ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి :** మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న న్యాయవాదులతో పాటు బ్యాంక్ ఉద్యోగులకు, మున్సిపాలిటీ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని సూచించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంక్ కు సంబంధించిన కేసులను పరిష్కరించుకోనే విధంగా అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని న్యాయవాదులు, బ్యాంక్ ఉద్యోగులు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాట్లు

### ముఖ్యఅతిథిగా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్





**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం డి రామాపురం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నిర్మించి ప్రాణ ప్రతిష్ట చేసిన 21 నుండి 25 తేదీ వరకు నూతన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో వేద పండితులతో అభిషేకాలతో హోమాలతో పూజా కార్యక్రమం నిర్వహించినారు నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి డి రామాపురం గ్రామస్తులు తో కలిసి. ఈరోజు ధ్వజస్తంభం ప్రతిష్ట చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొన్నారు. వీరితోపాటుగా కూటమి నాయకులు బిజెపి కృష్ణయ్య. కొండూరు వెంకటరామరాజు, యనమల విశ్వనాథ్. కొండూరు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# క్రికెట్ మైదానంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందడి



**( పోలవరం ప్రతినిధి/ ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర శాసనసభ్యుల మధ్య స్నేహభావాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న 'ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్' బుధవారం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ క్రీడా పోటీల్లో భాగంగా జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

**జట్టు ప్రాతినిధ్యం:** మంత్రి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలోని జట్టులో సభ్యుడిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బరిలోకి దిగారు. మైదానంలో చురుగ్గా కదులుతూ సహచర ఎమ్మెల్యేలను ఉత్సాహపరిచారు.

**క్రీడా స్ఫూర్తి:** కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా టీమ్ వర్క్ ప్రదర్శించడం విశేషం.

**ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ..** "నిత్యం ప్రజా సమస్యలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడానికి మేము ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని తమలో దాగి ఉన్న క్రీడాకారుడిని బయటకు తీశారు. స్టేడియం మొత్తం ప్రజాప్రతినిధుల కేరింతలతో, స్నేహపూర్వక వాతావరణంతో సందడిగా మారింది.

# ఇంటర్ పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### -- ఐదుగురు గైర్హాజరు



**బాపట్ల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ బుధవారం బాపట్ల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా గదుల్లో జరుగుతున్న విధానాన్ని, గదుల వెలుపల భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రంలో 295 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా ఐదుగురు గైర్హాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ బి. తిలక్ కలెక్టర్‌కు వివరించారు. పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ చర్చించి, ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కలెక్టర్, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఆయా కేంద్రాల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి కేంద్రంలో తగిన మౌలిక వసతులు, గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత బాపట్ల దిశగా ఆటోలతో వినూత్న ప్రచారం



**బాపట్ల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు బాపట్ల పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ఆటోలను ప్రచార వాహనాలుగా మారుస్తూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.సిసిఎస్,బాపట్ల ఇన్‌చార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఆర్. రాంబాబు, ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై వివరాలు తెలియజేసి, ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆటోల లోపల, బయట అతికించారు.పాఠశాలలు, కళాశాలలు మాత్రమే కాకుండా సాధారణ ప్రజల్లోనూ చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఆటోలను ఎంచుకున్నట్లు అధికారులు తెలిపారు. రోజూ వందలాది మంది ప్రయాణించే ఆటోల ద్వారా డ్రగ్స్ ప్రమాదాలపై సందేశం విస్తృతంగా చేరుతుందని పేర్కొన్నారు.ఎక్కడైనా గంజాయి సేవనము లేదా విక్రయం జరుగుతున్నట్లు తెలిసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్లు 1972, 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారంతో బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని పోలీసులు వెల్లడించారు.

## గడియార స్తంభం సెంటర్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి భారీ చర్యలు



**బాపట్ల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పోలీసు--మున్సిపల్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.జిల్లా ఎస్పీ బీ.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ, సెంటర్‌లో వాహనాల రద్దీని తగ్గించేందుకు సిగ్నల్స్ ఏర్పాటు, భారీ కేడ్లు (బ్యారికేడ్లు) అమరిక, స్పష్టమైన డైవర్షన్ మార్గాల అమలు వంటి చర్యలు చేయనున్నట్లు చెప్పారు. అత్యవసర వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రత్యేక మార్గాలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ రద్దీ సమయాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జి. రఘురామిరెడ్డి మాట్లాడుతూ పాదచారుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు రహదారుల వద్ద అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ట్రాఫిక్ సమస్యల నివారణకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు సహకరించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

**మహబూబ్‌నగర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 ఃఔూా (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

## ఐ.పోలవరం పోలీసు స్టేషనులో తణిఖీలు నిర్వహించిన ఎలూరు రేంజ్ ఐజి. జివిజి అశోక్ కుమార్..



**ఐ పోలవరం ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంతం యానాం సరిహద్దులో ఉండటం వల్ల మద్యం, పెట్రోలు,డీజిల్ స్మగ్లింగ్ జరుగుతూ ఉంటుంది వీటిని పూర్తగా అరిడతాం.అలాగే ఈ ప్రాంతం హైవే ప్రాంతం కావడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ అధికంగా ఉండే పాత ఇంజరం – ఎదుర్లంక బ్రిడ్జి, కొమరగిరి ప్రాంతాలను ప్రమాదకరమైన 'బ్లాక్ స్పాట్స్'గా గుర్తించారు. గత మూడేళ్లలో ఇక్కడ 24 మంది మరణించగా, ప్రమాదాల తగ్గింపునకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాము. ?మరొక ముఖ్యవిషయం గోదావరినదిలో దూకి చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, గోదావరి వంతెనపై ఆత్మహత్యలను నిరోధించడానికి 52 సీసీ కెమెరాలు, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేశాము. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు పెట్రోలింగ్ మరియు అవగాహన బోర్డులను ఏర్పాటు చేస్తున్నాము.చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, సస్పెక్ట్ షీట్లు తెరిచాము. పేదరికాన్ని ఆసరాగా చేసుకుని జరిగే ఇటువంటి నేరాల పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాము.గంజాయి స్మగ్లింగ్ ను పూర్తిగా అడ్డుకున్నాము. గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె ప్రసాద్. ముమ్మిడివరం సిఐ, స్ధానిక ఎస్.ఐ సిబ్బంది పాల్గొన్నారు.....

## ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా లక్కిరెడ్డిపల్లి మండలానికి అన్ని చెరువులకు నీటిని నింపుతాం

మామిడితోటలు , వాటర్షెడ్ పనులు, చెక్ డాంలను, డకోటా గుంతలను పరిశీలించినా కలెక్టర్







**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని అప్ప కొండయ్య గారిపల్లి, దిన్నిపాడు, కోనంపేట లక్కిరెడ్డిపల్లి పంచాయతీలలో ఈరోజు కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యటించారు. మామిడి తోటలను వాటర్ షెడ్ పనులు, చెక్ డాం లను డకోట గుంతలను పరిశీలించారు. ఎస్ సి హాస్టల్స్ ను తనికి చేశారు.వెలిగళ్ళు ప్రాజెక్టు నుంచి లక్కిరెడ్డిపల్లి మండలానికి అన్ని చెరువులకు నీటి నింపేందుకు ప్రణాళిక రూపొందించి అధికారుల ద్వారాముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లటా మన్నరు ప్రెస్ మీట్ లో విలేకరులకు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. దొర్రిచెరువు లోనికి వెలిగళ్ళు నుంచి నీటిని కాలువ నుంచి నీటిని నింపిన విధానాని పరిశీలించారు. వరి పైరు పై రైతులు శ్రద్ధచూపరాధన్నారు. ఈ ఏడాది మామిడి లో మంచి దిగుబడు రావచ్చని అధికారులు ఆయన ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధి లో మామిడి చెట్లు ఇవ్వడం రైతులకు అందించడం వల్ల రైతుకు లాభసాటి ఉంటుందని అధికారులు తెలియచేశారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడి 1 సెంటర్లో పిల్లలను తూకాలను వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారో లేదా అని అంగన్వాడీ వర్కర్లను అడిగి తెలుసుకున్నారు. మేనుప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా మినరల్ వాటర్ ఎల్ఈడి టీవీ ని విద్యార్థులకు కల్పించాలనిబ్ వార్డెన్ లకు సూచించారు. బాత్రూములను పరిశీలించారు పాత బిల్డింగును రిపేరు చేయించాలని. వార్డెన్ జనార్ధన్ శివకుమార్. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లే రోడ్డు సిమెంట్ రోడ్డును, ఆసుపత్రి ప్రాంగణాన్ని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఆస్పత్రి అభివృద్ధి చైర్మన్ వెంకట రామరాజు ప్రభుత్వ ఆసుపత్రికి రావాల్సిన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వైద్య సదుపాయం కల్పించాలని మెడికల్ ఆఫీసర్ విష్ణు ప్రసాద్ సులోచన , ఉమ డాక్టర్లకు సలహా ఇచ్చారు . అధికారులను దృష్టికి తీసుకొ చ్చారు ఉద్యానవన జిల్లా అధికారి పి డి వెంకటరత్నం, తాసిల్దార్ క్రాంతి కుమార్, ఈ ఓ ఆర్ డి లు ఉషారాణి, శివప్రసాద్, టిడిపి ఇన్చార్జ్ మదన్మోహన్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్, శివప్రసాద్, ఏపీఓ తిరుపాలు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, రాజశేఖర, ఎం ఆర్ ఐ రమేష్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు నాగమణి , అనీషా, నాగ మణి, ఐసిడిఎస్ జహరాభి, పి డి హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు సీఐ యుగంధర్ మహిళా అధికారిణి సునీతపై దుర్మార్గంగా ప్రవర్తించి, కేసులు పెడతానని బెదిరించడం అతి దారుణం , అసహ్యకరం

సిపిఐ(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



**పీలేరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా పీలేరులో చిత్తూరు నేషనల్ హైవే డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మహిళా అధికారిణి సునీతపై పీలేరు సీఐ యుగంధర్ ప్రజల ముందు దుర్మార్గంగా అహంకారంగా పై అధికారి అని చూడకుండా . బ్రిడ్జ్ పనుల ఆలస్యంపై వాదన చేస్తూ, "కేసులు పెడతాను" అని బెదిరించడంతో ఆమె కన్నీరు పెట్టుకున్నారు. ఇది సమాజానికి చెడు సందేశమే అని మావులూరి విశ్వనాథ్ ఆరోపించారు.ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి, సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి, ప్రజల మధ్య మహిళను బెదిరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ఫ్లైఓవర్ పనుల ఆలస్యానికి కారణాలు సమగ్రంగా తెలుసుకోకుండా ఆమెను లక్ష్యంగా చేసుకోవడం మహిళా హక్కులపై దాడి. సునీతలా మహిళా అధికారిణులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు---వారిని రక్షించాల్సిన పోలీసులే ఇలా ప్రవర్తిస్తే సామాన్య మహిళల పరిస్థితి ఏమవుతుందన్నారు సీఐపై పోలీస్ అధికారి కాబట్టి బాధ్యతలు మర్చి, మహిళా అధికారిణిని పబ్లిక్‌లో అవమానించడం, కన్నీరు తెప్పించడం---ఇది పోలీసు వ్యవస్థపై మచ్చ! సమస్యలు ఉంటే అధికారుల మధ్య చర్చించాలి, రోడ్డు మీద వాదలాడటం సరైనది కాదు. ఇలాంటి బెదిరింపులు ప్రమాదాలకు దారితీస్తాయని భవిష్యత్తులో రాకుండా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు సీఐపై చర్యలు తీసుకోవాలని మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు లేనిపక్షంలోఈ విషయంపై ఉన్నత అధికారులు తెలియజేస్తూ పెద్ద ఎత్తున న్యాయం కోసం పోరాడతారని తెలిపారు.

# కన్నీటి కష్టాలు తప్పవా?



**కరీంనగర్ కార్పొరేషన్:** వేసవి ప్రారంభంలోనే నగరంలో తాగునీటికి తిప్పలు మొదలయ్యాయి. సిటీలో ప్రతి రోజు తాగునీటి సరఫరా జరగాల్సి ఉండగా, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రోజు విడిచి రోజు సరఫరా జరుగుతోంది. తాగునీటి సరఫరాకు ఏకై క వనరైన ఎల్ఎండీలో క్రమేపీ నీటిమట్టం తగ్గుతుండడంతో, బుధవారం నుంచి నగరమంతా రోజు విడిచి రోజుకు నీటి సరఫరా మారనుంది. తాగునీటి ముప్పు ముంచుకువస్తుండడంతో, ఈ వేసవి గట్టెక్కడంపై బల్దియా అధికారులు కుస్తీపడుతున్నారు.

మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీలు వస్తేనే

తగ్గుతున్న ఎల్ఎండీ నీటిమట్టం నగరంలో తాగునీటి సరఫరాకు ప్రమాదఘంటికలను మోగిస్తోంది. ఫిబ్రవరిలోనే ఏడు టీఎంసీలకు పడిపోతే, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారే అవకాశముంది. మిడ్‌మానేరులో సరిపడా నీటి లభ్యత ఉన్నందున, ఎల్ఎండీకి ఇన్‌ఫ్లోను పెంచాల్సి ఉంది. మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీల నీళ్లు ఎల్ఎండీకి విడుదల చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఔట్‌ఫ్లోకు, ఇన్‌ఫ్లోకు 2500 క్యూసెక్కుల తేడా ఉండడంతో, ఈ తేడాను పూడ్చేందుకు అదనంగా 2,500 క్యూసెక్కులు మిడ్‌మానేరు నుంచి ఎల్ఎండీకి విడుదల చేయాల్సి ఉంది. అప్పుడు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులుగా ఉండడంతో, ఇప్పుడున్న ప్రకారం 7 టీఎంసీల నీటి నిలువ తగ్గకుండా ఉంటుంది.

ముందస్తు ప్రణాళిక సిద్ధం

వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు రూ.49 లక్షలతో నగరపాలకసంస్థ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. వీటితో అవసరమైన చోట మరమ్మతులు చేయడం, విలీన ప్రాంతాల్లో బావులను అద్దెకు తీసుకొని,పైప్‌లైన్‌ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు.

7 టీఎంసీలకు నీటిమట్టం

నగరంలో తాగునీటి సరఫరాకు ఏకై న వనరైన ఎల్ఎండీ నీటిమట్టం క్రమేపీ తగ్గుతుండడం ఆందోళనకరంగా మారింది. సాధారణంగా ఎల్ఎండీలో 10 టీఎంసీల నీళ్లు నిలువ ఉంటే, నగరవ్యాప్తంగా ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా జరుగుతుంది. వేసవి మొదట్లో అంటే ఫిబ్రవరి నెలలోనే నీటి మట్టం 7.7 టీఎంసీలకు పడిపోయింది. పైగా ఎల్ఎండీ ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులు ఉండగా, ఇన్‌ఫ్లో కేవలం 2,000 క్యూసెక్కులు ఉంది. దీంతో నీటిమట్టం వేగంగా తగ్గుతోంది. ఎల్ఎండీ నీటిమట్టం 5 టీఎంసీలకు తగ్గితే, బూస్టర్‌లతో కూడా నీటిసరఫరాకు ఇబ్బంది ఏర్పడుతుంది. అప్పుడు అసాధారణంగా డ్యాం లోపలి నుంచి లిఫ్ట్ చేయాల్సి ఉంటుంది.

నగరంలో తాగునీటి సరఫరా వివరాలు

వాటర్ ట్యాంకలు 17(1000కేఎల్)

నిర్మాణంలో ఉన్న ట్యాంకులు: 07 (అమృత్ పథకంలో భాగంగా)

13 విలీన గ్రామాల్లో ట్యాంకలు: 63 (1000 కేఎల్ సామర్థ్యం లోపు)

# హీరోయిన్ షాకింగ్ కామెంట్స్




శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటిస్తున్న హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక సినిమా విశేషాలు పంచుకున్నారు. 'ఇందులో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ' అని తెలిపింది. ఇంకా తన డ్రీమ్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నా అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్‌గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను అని తెలిపింది.



# బ్రహ్మాగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,హైక్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్శ్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.

# ఎమోషనల్ జర్నీగా 'మేడ్ ఇన్ కొరియా'



ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది. ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే ఈ సినిమా మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ.. "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు' అన్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది' అన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ 'శెన్బా' పాత్రలో కనిపిస్తూ ఎమోషనల్ జర్నీని ఎంతో సహజంగా ఆవిష్కరించింది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యే-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ-- "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది. అందుకే అవకాశాలు ఉన్నప్పుడే సంపాదించిన డబ్బును సరైన మార్గాల్లో ఆదా చేసుకోవాలి. గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు. కెరీర్ ముగిశాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు తమన్నా. 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రేంజర్, ఐపీఎస్ మారియా, వి. శాంతారామ్, రాగిణి 3, నో ఎంట్రీ 2, బోలే చూడియా' వంటి హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.



# రెండో రిలీజ్‌లో కూడా రెచ్చిపోతున్న 'అతడు'

సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ ప్రస్థానంలో క్లాసిక్ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోయిన వాటిలో 'అతడు' ఒకటి. 2005లో విడుదల అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద నెంబర్లను రాబట్టలేకపోయినా ఎంతో మంది ప్రేక్షకుల హృదయాలను మాత్రం గెలుచుకుంది. గత కొద్దికాలంగా తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన ఎన్నో సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే రీ రీ రిలీజ్ లు కూడా చేస్తున్నారు. అందులో కొన్ని సినిమాలకు మంచి కలెక్షన్లు దక్కుతున్నాయి. ఇక మహేష్ నటించిన 'అతడు' సినిమాను కూడా కొంతకాలం క్రితం రీ రిలీజ్ చేశారు. అప్పుడు ఈ క్లాసిక్ కి మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రీ రీ రిలీజ్ చేయనున్నారు. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ జనాల నుండి లభిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టికెట్ బుకింగ్స్ బుక్ మై షో లో ఓపెన్ అయ్యాయి. ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా ఈ సినిమా ట్రేండింగ్లోకి వచ్చేసింది. మహేష్ అభిమానులు ఈసారి కూడా 'అతడు' గట్టిగానే వసూళ్లను రాబడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటించగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించాడు. సోనూసూద్, ప్రకాష్ రాజు, కోటా శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సునీల్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు. జయభేరి బ్యానర్లో ప్రముఖ నటుడు మురళీమోహన్ ఈ చిత్రాన్ని నిర్మించాడు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,